TIMES OF VARTHA (01-02-24)fffg_times of varha main (13-2).qxd 2/1/2024 5:00 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | గురువారం, 01 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు 11 | వెల : 6/-




## నంది స్థానంలో గద్దర్ అవార్డులు

**కళాకారులు, సాహిత్యకారులకు వచ్చే ఏడాది నుంచి పురస్కారాలు**

**నిక్కర్ పార్టీని కూడా ఓడించి గద్దర్ ఆశయాన్ని నిలపాలి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రవీంద్రభారతిలో ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కళాకారులు, సాహిత్యకారులకు ఇక నుంచి నంది స్థానంలో గద్దర్ పేరిట అవార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇటీవల సినీ కళాకారులు తనను కలిసి నంది అవార్డ్సను పునద్ధరించాలని కోరారని.. తాను వారికి నంది కాదు గద్దర్ పేరిట అవార్డ్స్ ఇస్తామని చెప్పానని అన్నారు. అలాగే మెదక్ జిల్లాకు గద్దర్ పేరు, ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటుపై మంత్రి మండలిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రధాన వేదికపై గద్దర్ ఫౌండేషన్ ప్రారంభం, ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ జయంతిని బుధవారం ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గద్దర్ జయంతి రోజు కళాకారులకు, సాహిత్యకారులకు అవార్డులు ఇస్తామని ప్రకటించారు. ఈ వేదికగా చెబుతున్నా.. ఇదే శాసనం.. ఇదే జీవో అన్నారు. వచ్చే ఏడాది నుంచి గద్దరన్న జయంతి రోజున ఈ పురస్కారాలను ప్రదానం చేస్తామని తెలిపారు. సమాజాన్ని చైతన్యం చేసేందుకు గజ్జె కట్టి గళం విప్పిన గొప్ప వ్యక్తి గద్దరన్న అన్నారు. పొలిటీషియన్

మిగతా 11లో..

# ఏడాదిలో ఉద్యోగాల భర్తీ

**ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాల భర్తీ హామీని నిలబెట్టుకుంటాం**

**తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగ సమస్యే కారణం**

**పదేండ్ల పాటు ఈ అంశాన్ని పట్టించుకోని బీఆర్ఎస్ సర్కార్**

**నర్సుల నియామకాలపై హరీశ్‌వి అర్థం లేని మాటలు**

**కేసీఆర్ సాబ్.. ముందు మీ అల్లుడికి బుద్ధి చెప్పండి**

**స్టాఫ్ నర్సులకు నియామకపత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి**

**నిరుద్యోగుల కలల సాకారంలో ఇది తొలి అడుగు : డిప్యూటీ సీఎం భట్టి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొత్తగా ఎంపికైన 6,956 మంది నర్సింగ్ ఆఫీసర్ల (స్టాఫ్ నర్సులు)కు నియామక పత్రాలను సీఎం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలను చేపడతామని తెలిపారు. త్వరలో 15 వేల పోలీసు ఖాళీలను భర్తీ చేయడంతో పాటు వైద్యారోగ్యశాఖలో ఖాళీగా ఉన్న ఐదు వేల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఇప్పటికే టీయస్‌పీఎస్సీ ప్రక్షాళన దిశగా కొత్త చైర్మెన్, సభ్యులను నియమించినట్టు తెలిపారు. నర్సింగ్ ఆఫీసర్ల నియామకాలు ఏడాది కాలంగా ఆలస్యమవుతున్న విషయం తన దృష్టికి రాగానే సమీక్ష నిర్వహించి నియామక పత్రాల అందజేతకు ఆదేశించినట్టు వివరించారు. నిరుద్యోగ సమస్యే తెలంగాణ ఉద్యమానికి కారణమనీ, అయితే ఆ సమస్యను గత పదేండ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని రేవంత్ ఈ సందర్భంగా విమర్శించారు. నిరుద్యోగుల త్యాగాలతో తెలంగాణ ఏర్పడితే పదేండ్లు వారి ఆకాంక్షలను నెరవేర్చకుండా కేసీఆర్ తన కుటుంబం లోరి వారి ఉద్యోగాల కల్పనపైన్నే ధ్యాస పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఎంపీగా కల్వకుంట్ల కవిత ఓడిపోతే బాధపడిన కేసీఆర్, ఆమెకు ఎమ్మెల్సీ పదవిని ఇచ్చారని గుర్తుచేశారు. అదే తీరుగా రాష్ట్ర ప్రజల పట్ల వ్యవహరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకునిగా నూతనంగా నియమితులైన నర్సింగ్ ఆఫీసర్లను ఆశీర్వదించాలనీ, లేకపోతే ఆ హౌదాకు కూడా కేసీఆర్ సరిపోడని ఎద్దేవా చేశారు. నూతనంగా నియమితులైన నర్సులను చూసి ఫాంహౌజ్‌లో ఉన్న వారు కుళ్లుకున్నా సరే%కా% ప్రజలను సంతోషపెట్టేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నేత హరీశ్ రావు శాపనార్థాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లి శాపనార్థాలకు ఉట్టి తెగిపడదని ఎద్దేవా చేశారు. అవాకులు, చెవాకులు పేలడం మాని, పేదోళ్ల కండ్లల్లో ఆనందం చూడాలని సూచించారు. స్టాఫ్ నర్సులకు ఉద్యోగాలు ఇవ్వాల్సిన అవసరమే లేదన్నట్టు మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శిస్తున్నారని చెప్పారు. అందువల్ల కేసీఆర్ ముందు తన అల్లునికి బుద్ధి చెబితే మంచిదని సూచించారు. ఆరోగ్య తెలంగాణలో నర్సుల పాత్ర కీలకమని ఆయన అభినందనలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సార్థకత వచ్చిన రోజుగా బుధవారం నిలిచిందని తెలిపారు. నిరుద్యోగుల కలల సాకారంలో ఇది తొలి అడుగని చెప్పారు. రాష్ట్ర అవసరాలు, అప్పులు, చిధ్రమైన ఆర్థిక వ్యవస్థ నడుమ దాదాపు రూ.500 కోట్ల భారం పడుతున్నా సరే, నర్సుల పోస్టుల భర్తీకి తమ సర్కారు ముందుకొచ్చిందని చెప్పారు. వైద్యారోగ్యశాఖలో ఖాళీగా ఉన్న మరో 5 వేల పోస్టుల భర్తీకి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలనీ, ఆప్రజల కలలు నెరవేర్చడం కోసం సమిష్టిగా ప్రయత్నిస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ మాట నిలెబట్టుకుంటుందని హామినిచ్చారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమం ముఖ్యమనీ, ఆ దిశగా తమ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలిపారు. జన్మించిన తర్వాత మరణించే వరకు ప్రజలకు సేవలందించేది నర్సులని కొనియాడారు. ప్రతీ ఏడాది రాష్ట్రంలో 20 వేల మంది నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. పేపర్ లీకులు, కోర్టు కేసుల్లేకుండా, రోస్టర్ విధానాన్ని పాటించి నర్సింగ్ ఆఫీసర్ల పోస్టులను భర్తీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి శాంతికుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, శాసనసభ్యులు మందుల శామ్యూల్, నాగరాజు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేణుగోపాల్, వైద్యారోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టీనా చొంగ్తూ, ఆర్.వీ.కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు నూతనంగా నియమితులైన నర్సింగ్ ఆఫీసర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# చిల్లర లేదన్నందుకు కండక్టర్‌పై దాడి

**→ టైమ్స్ ఆఫ్ వార్త ఎఫెక్ట్ ←**

**హయత్ నగర్ 1 డిపో బస్ కండక్టర్ పై దాడి**

**మహిళపై ఎల్బీనగర్ పిఎస్‌లో కేసు నమోదు**

**మహిళపై ఫిర్యాదు చేసిన హయత్ నగర్ డిఎం జలగం విజయ్**

**కండక్టర్ పై మహిళ దాడి కథనాన్ని ముందుగానే ప్రచురించిన టైమ్స్ ఆఫ్ వార్త**




హాయత్ నగర్ 1 డిపో బస్సులో

మహిళా హాల్ చల్..

టైమ్స్ ఆఫ్ వార్త

TUESDAY Page 7 30 Jan 2024

https://epaper.timesofvartha.com/clip/15184



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హయత్‌నగర్ డిపో1కు చెందిన బస్ కండక్టర్ వి.గంగాధర్ విధుల్లో ఉండగా ఒక మహిళా ప్రయాణికురాలు అతనిపై దాడి చేసి నానా బూతులు తిడుతూ తీవ్ర పదజాలంతో దూషించింది. హయత్ నగర్ కండక్టర్ పై దాడికి సంబంధించిన వీడియో క్లిప్పులు సోమవారం టైమ్స్ ఆఫ్ వార్త ఎల్బీనగర్ ప్రతినిధికి ముందుగానే లభించడం,ఇందుకు సంబంధించిన వార్త కథనం టైమ్స్ ఆఫ్ వార్త దినపత్రికలో మంగళవారం ప్రచురితం కావడంతో స్పందించిన హయత్ నగర్ డిపో 1 డిఎం జలగం విజయ్ ఎల్.బి. నగర్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఫిర్యాదు చేశారు.

ఈ క్రమంలో సదరు మహిళలపై ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది.డి.ఎం. జలగం విజయ్ ఫిర్యాదులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన వివరాలను ఎస్సై దయాకర్ రెడ్డి తెలియజేస్తూ మహాలక్ష్మి పథకం కింద తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్ 9 తేదీ నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కల్పించడం జరిగిందన్నారు. ఇందుకుగాను తెలంగాణకు చెందిన మహిళలు తమ ఒరిజినల్ గుర్తింపు కార్డును చూపించి జీరో టికెట్ ఇవ్వవలసిందిగా ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఈ నెల 25న ఉదయం ఎల్బీనగర్ లో హయత్ నగర్ డిపో వన్ కు చెందిన బస్ (ఏపీ 23 జెడ్ 0063) లో ఒక మహిళా ప్రయాణికురాలు ఎక్కింది.ఎల్బీనగర్ నుండి దిల్సుఖ్నగర్ వైపు వెళుతుండగా మార్గమధ్యలో ఇండోర్ స్టేడియం ఎదురుగా ఎన్టీఆర్ నగర్ వద్దకు బస్సు చేరుకుంది. విధుల్లో ఉన్న సదరు కండక్టర్ మహిళను ఒరిజినల్ ఆధార్ కార్డు చూపించవలసిందిగా అడిగాడు.ఈ క్రమంలో రెచ్చిపోయిన సదరు మహిళా ప్రయాణికురాలు సదరు కండక్టర్ పై నానా బూతులు తిడుతూ వ్రాయలేని భాషలో రెచ్చిపోయి విధుల్లో ఉన్న కండక్టర్ గంగాధర్ పై దాడికి పాల్పడింది. ఈ క్రమంలో డిఎం జలగం విజయ్ సదరు మహిళపై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని,ఎల్బీనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపారు.



# సర్పంచుల పదవీకాలాన్ని పొడిగించాలి

**స్పెషల్ ఆఫీసర్లతో పాలన రాజ్యాంగ విరుద్ధం**

**కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి**

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలు జరిగే వరకు సర్పంచుల పదవీకాలాన్ని పొడిగించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారంతో గ్రామ సర్పంచుల పదవీ కాలం ముగిసిందని ఆయన తెలిపారు. అయితే, స్పెషల్ ఆఫీసర్లతో పంచాయతీల్లో పాలన కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. 73వ రాజ్యాంగ సవరణను కాంగ్రెస్ పార్టీ అవమానిస్తోందని మండిపడ్డారు.

బుధవారం ఢిల్లీలోని తన నివాసంలో కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామసభలు పెట్టి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సర్పంచులే లేకపోతే గ్రామసభలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. సర్పంచుల ఎన్నికలను నిర్వహించకపోవడం వెనక.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్కనపెట్టే ఆలోచన స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన నిధులను దొడ్డిదారిన దారిమళ్లించిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు.

### నేను ఎక్కడ పోటీ చేయాలనేది అధిష్టానం నిర్ణయిస్తుంది

తాను ఏ నియోజకవర్గం నుంచి పోటీచేయాలన్నది అధిష్టానం నిర్ణయిస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామన్నారు. ఈ మేరకు ఎన్నికల ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నామని,

మిగతా 11లో..

TIMES OF VARTHA (01-02-24)fffg_times of varha main (13-2).qxd 2/1/2024 5:00 AM Page 2



టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
01-02-2024



## గౌడ కులస్తులకు అండగా ఉంటా



### జై గౌడ ఉద్యమం క్యాలెండర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

జై గౌడ ఉద్యమ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరించి, వారికి అండగా ఉంటానన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జై గౌడ ఉద్యమం క్యాలెండర్ ఆవిష్కరణ చేసి మాట్లాడారు. మొదటగా జై గౌడ సంఘం ఆధ్వర్యంలో పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎక్సైజ్ అధికారి రవీందర్ రాజు, సీఐ విజయ్ కుమార్ లతో కూడా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగోల్ల మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బండారి సాయిరాం గౌడ్, అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, చుక్క రవీందర్ గౌడ్, కర్రోల్ల శేఖర్ గౌడ్, ఇందూరి శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ గౌడ్ , భూపతి గౌడ్, క్యాసం పల్లి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ వ్యక్తి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల వేణుకిషన్ నగర్ గ్రామ పంచాయతీ పరిధి, గాలిబ్ నగర్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి టి ఎస్ ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తు మరణించాడు.తోటి ప్రయాణికులు తెలిపిన ప్రకారం నందిట్ బస్ స్టాండు లో బస్సెక్కి నిజామాబాద్ టికెట్ తీసుకుని ప్రయాణము సాగిస్తున్నాడు. గాలిబ్ నగర్ వేణుకిషన్ నగర్ తాండ గ్రామ పంచాయతి మధ్యన పోన్ మాట్లాడుతూ టి ఎస్ 16 జెడ్ 0108 నంబరు గల ఆర్టిసి బస్సులో తాను కూర్చున్న సీటులోనే బుధవారం ఉదయం 11:00 గంటలకు కుప్పకులాడని తెలిపారు.దీనితో ప్రయాణికులు 108 కి ఫోన్ చేయగా,వారు వచ్చి చూసేసరికి గుండె నొప్పితో మరణించాడని తెలిపారు. మృతుడు వయస్సు దాదావు 65 సంత్సరాలు,మృతుడు నిలిరంగు టి షర్టు పై తెల్లని చుక్కలు గల టి షర్టు ధరించి, చలి కోట్ ధరించియున్నడు.మృతుడి డెడ్ బాడిని 108 సిబ్బంది,ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

## జిల్లా వంజరి సంఘం
## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

జిల్లా వంజరి సంఘం, 2024 నూతన సంవత్సము క్యాలండర్‌ను ఆర్మూర్ నియోజక వర్గం ఎమ్మెల్లే, పైడి రాజేష్ రెడ్డి, అంకాపూర్‌లోని తన స్వంత ఇంటి ఆవరణలో బుధవారం ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమములో జిల్లావంజరి సంఘం అధ్యక్షులు బోనకర్ భూమయ్య, నగర అధ్యక్షులు గంగోనె గంగాధర్, అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కరిపె రవీందర్, రాష్ట్రసభ్యులు మాస్టర్ శంకర్, అలాగే మాస్టారు శ్రీనివాస్, గోపాల్ శ్రీనివాస్, కాలేరు శుభాష్, మామిడిపల్లి గ్రామ వంజరి సంఘం అధ్యక్షులు గంగోని సంతోష్,పట్టేవార్ రాజు, దాత్రిక రాజేందర్,మాధారి రాజు, గంగోని వినోద్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు

## బస్సు కిందపడి చిన్నారి మృతి
## మానవత్వం చాటుకున్న మెదక్ సీఐ



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలని ( తారక రామ నగర్ )లో పాఠశాల బస్సు కింద పడి 1 వ తరగతి బాలిక నవ్యశ్రీ 6 మృతి చెందింది. సంఘటన జరిగిన స్థలంలో ఉన్నటువంటి ప్రజలు చూటుపక్కల వారు ఎవరు స్పందించలేరు. చిన్నారి మృతదేహం బస్సు చక్రాల నుండి బయటకు తీయడానికి ఎవ్వరు ముందుకు రాలేదు. సమాచారం తెలుసుకున్న లోకల్ పోలీస్ లు అక్కడికి చేరుకుని, ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు తీసుకున్న సి ఐ దిలీప్ కుమార్ మంగళవారం చిన్నారి మృతదేహాన్ని ఎత్తుకొని ఆటోలో మెదక్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.సంగారెడ్డి జిల్లా బొంతపల్లిలో ఉంటున్న నవీన- భిక్షపతి దంపతులకు ఇద్దరు పిల్లలు. చిన్న కూతురు నవ్య శ్రీ (6) తారక రాం నగర్ కాలనిలో పిన్ని - బాబాయ్ దగ్గర ఉంచి చదివిస్తున్నారు. రోజు మాదిరిగానే పాఠశాల కు వెళ్లిన అనుశ్రీ యధావిధిగా సాయంత్రం అదే బస్సులో వచ్చి ఇంటి దగ్గర దిగింది. అనుశ్రీ అక్కడే నిలబడగా డ్రైవర్ గమనించక, చిన్నారి పై నుండి బస్సును ముందుకు తీయగా, బస్సు వెనుక చక్రాల కింద చిన్నారి పడి చనిపోయింది. బస్సులో పిల్లలను దించేందుకు వ్యక్తి లేకపోవడం వలన, డ్రైవర్ నిర్లక్ష్యంతో చిన్నారి ప్రాణం పోయిందని స్థానికులు ఆగ్రహించి, బస్సు అద్దాలు పగులకొట్టి, బస్సును ధ్వంసం చేశారు. ప్రమాదానికి కారణమైన పాఠశాల బస్సును పోలీసు స్టేషన్ కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాడి రైతులకు సూచన
## హెరిటేజ్ లో పాలు పోయండి - లాభాలు పొందండి

### హెరిటేజ్ పాల డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సు
### గేదెలు మృతి చెందిన పాడి రైతులకు ఇన్సూరెన్స్ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్






సదాశివనగర్ మండలంలోని ఉత్నూర్ గ్రామంలో బుధవారం హెరిటేజ్ పాల డైరీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన కల్పించారు. అన్ని పాల కేంద్రాల్లో కెల్లా మన హెరిటేజ్ పాల కేంద్రంలో పాడి రైతులు పాలు పోస్తే లాభాలు పొందవచ్చని అన్నారు. పాల ఉత్పత్తిలో పెరుగుదలకు, మెలుకువలు పాడి రైతులకు సూచించారు. గ్రామంలోని గుడ్ల రమాకాంత్, సాకలి గొల్లపల్లి అనిల్ ఇద్దరి రైతుల గేదలు చనిపోతే ప్రమాద బీమా సౌకర్యం కింద 50 వేల రూపాయల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా హెరిటేజ్ పాల డైరీ హైదరాబాద్ రీజనల్ చైర్మన్ కే.బీ నర్సింగ్రావు మాట్లాడుతూ నేను రైతు బిడ్డని పాడి రైతులు పాల ఉత్పత్తిని పెంపొందించడంలో తగు మెలకువలు, సూచనలు చేశారు. పాలిస్తున్న గేదెలకు ఎండు గడ్డి ఇస్తే పాలలో ప్యాడ్ ఎక్కువగా వస్తుందని తెలిపారు. అన్ని పాలకేంద్రంలోకెల్లా మన కేంద్రంలో డబ్బులు పాలకు ఎక్కువగా ఇస్తున్నామని రైతులకు గుర్తు చేశారు. మహారాష్ట్రలోని పాడి అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో మన పాడి రైతులను తీసుకెళ్లి అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సత్యనారాయణ, తాడ్వయి ప్లాంట్ మేనేజర్ వంశీకృష్ణ, ఉత్నూర్ డైరీ కొత్తగొల్ల సంతోష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## బాలకార్మికుల విముక్తి కోసం కలెక్టర్ సూచన




టైమ్స్ అఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల కార్మికులకు జిల్లాలో ఇటుక బట్టిలో,రోడ్డుపై భిక్షాటన,చిన్నారుల అక్రమ రవా ణాపై దృష్టి సారించాలని ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా వారికి పునరావాసం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ సీ డీ పీ ఓ లు, సూపర్వైజర్లు, ఎంజోవోలు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులకు అండగా ఉంటా



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

జై గౌడ ఉద్యమం క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరించి వారికి అండగా ఉంటానని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. కామారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జై గౌడ ఉద్యమం క్యాలెండర్ ఆవిష్కరణ చేసే మాట్లాడారు. మొదటగా జై గౌడ సంఘం ఆధ్వర్యంలో పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం ఎక్సైజ్ ఇ ఏస్ రవీందర్ రాజు ఎక్సైజ్ సీఐ విజయ్ కుమార్ లతో కూడా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జై గౌడ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగోల్ల మురళి గౌడ్, ఉపాధ్యక్షులు బండారి సాయిరాం గౌడ్ ,అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ ,ఇందూరి సిద్ధా గౌడ్ ,చుక్క రవీందర్ గౌడ్, కర్రోల్ల శేఖర్ గౌడ్, ఇందూరి శ్రీనివాస్ గౌడ్, బాలకృష్ణ గౌడ్ , భూపతి గౌడ్, క్యాసం పల్లి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం పై మంత్రి పొంగులేటి కైకొండాయిగూడెంలో ఆకస్మిక పర్యటన



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 59వ డివిజన్ దానవాయిగూడెం, 60వ డివిజన్ రామన్నపేట, ఒకటో డివిజన్ కైకొండాయిగూడెంలో ఆకస్మిక పర్యటన చేసి, పారిశుద్ధ్య, స్థానిక సమస్యల తనిఖీలు చేశారు. ద్విచక్రవాహనం పై నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభితో కలిసి స్థానిక స్థితిగతులు పరిశీలించారు. వీధుల్లో తిరుగుతూ ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఆకస్మిక పర్యటనలు చేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అధికారులందరూ ఎప్పటికప్పుడు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలను అందించే బాధ్యత అధికారులు, సిబ్బంది తీసుకోవాలని మంత్రి సూచించారు. సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలు సైతం తన దృష్టికి వచ్చాయని ఆ సమస్యలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి తనిఖీల సందర్భంగా పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాక్లూర్ సర్పంచ్‌ను సన్మానించిన యువత



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ గ్రామసర్పంచ్ బోయినిపల్లి అశోక్ రావు ను, మాక్లూర్ గ్రామ యువకులు బుధవారం పూల మాలతో ఘనంగా సన్మానించారు.నేటితో 5 సంత్సరాల సర్పంచ్ పదవికాలం ముగియడముతో ఆయనకు స్వీట్లు తినిపించి సన్మానించారు.ఈ సందర్భముగా వారు మాట్లా డుతూ, సర్పంచ్ అశోక్ రావు, నిస్వార్థంగా,మాక్లూర్ ప్రజలందరిని కలుపు కపోయి, గ్రామ ప్రజలు మెచ్చుకు నేల,గ్రామ సర్పంచుగా, మాక్లూర్ గ్రామాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్య క్రమములో యువకులు సూరినడ అనీల్ కుమార్,అన్నగారొల్ల రవి గౌడ్.ప్రసాద్ గౌడ్,అన్న బోయిని సంజీవ్,రాచర్ల గంగప్రసాద్,కల్లెడ అనీల్,ఊరడి నరేష్,సాయి గౌడ్ కాచర్ల కళ్యాణ్ ధోని,ఊరడి శ్రీను ఇతరయువకులు యున్నారు. విరంతా సర్పంచు కు శుభాభివందనాలు తెలియజేశారు.

## సర్పంచుల పదవి విరమణ మహోత్సవం

### మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు సన్మానం..
### సర్పంచ్ ల సేవలు అభినందనీయం..



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

సర్పంచుల పదవి విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని బోధన్ పట్టణంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బుద్దే సావిత్రి రాజేశ్వర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ గిర్దవర్ లక్ష్మి, డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగా రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్బంగా మండలంలోని 38 గ్రామాల సర్పంచ్ లకు పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్, జడ్పీటీసీ గిర్దావర్ లక్ష్మీ గంగారెడ్డి లు మాట్లాడుతూ సర్పంచుల సేవలు అభినందనీయం అని తెలిపారు. ప్రభుత్వం నుండి నిధుల మంజూరులో జాప్యం జరిగిన తమ సొంత డబ్బులతో గ్రామాలను అభివృద్ధి చేశారన్నారు. గ్రామాలలో సీసీ రోడ్డులు,మంచినీటి వసతులు,వైకుంఠ ధామాలు,డంపింగ్ యార్డు ల నిర్మాణం,హరితహరం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశారని అన్నారు. కరోనా వంటి విపత్తు వచ్చిన సర్పంచ్ లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ విధులను నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, రైతు బంధు సమన్వయ కమిటీ మాజీ కోఆర్డినేటర్ బుద్ధే రాజేశ్వర్, ఏన్డీసీసీబీ డైరెక్టర్ గిర్ధవర్ గంగ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ రావు, ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు జయశ్రీ భూమా రెడ్డి, పంచాయితీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడు సురేష్, పంచాయతీ ఏఇ సాయిలు, ఎంపిడిఓ పర్బాన్న, ఎంపీఓ మధుకర్ లు, పలు గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఉపసర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పాతర్లపాడు లో పంచాయతీ పాలవర్గ సభ్యులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో పంచాయతీ పాలవర్గ సభ్యులకు సన్మానం నిర్వహించారు. వారిని పూలదండలు,శాలవాలతో సత్కరించారు. కార్య క్రమంలో తాసిల్దార్ రమేష్,ఎండిఓ శ్రీనివాసరావు,సర్పంచ్ పిచ్చయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు,ఎంపీటీసీ సభ్యులు ప్రసాద్,పంచాయతీ వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
01-02-2024


# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టిగా కృషి

## జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



యువతను, విద్యార్థుల భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని జిల్లాలో మాదకద్రవ్యాల తయారీ, వాటి వినియోగం, రవాణా తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి కీలక నిర్ణయాలు తీసుకుని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటుపడి వాటికి బానిసలుగా మారిన వారు వ్యక్తిగతంగా, కుటుంబపరంగా నష్టపోవడమే కాకుండా సమాజానికి కూడా హానికారకులుగా మారుతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాలని, కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు కూడా అవగాహన ఏర్పరిస్తే, పిల్లలు మాదకద్రవ్యాలు సేవించడం వంటి వ్యసనాల జోలికి వెళ్లకుండా కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాలు వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా, పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. గంజాయి సాగు, వినియోగానికి సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి, వారి ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని వ్యవసాయ, అటవీ తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటెలిజెన్స్ ఇతర నిఘా వ్యవస్థల ద్వారా నిషేధిత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తూ, పరస్పర సమన్వయంతో వాటి నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.మరకద్రవ్యాల నివారణకు పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది... సిపి కల్మేశ్వర్ సీ.పీ కల్మేశ్వర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. అయినప్పటికీ జిల్లాలో మత్తు పదార్థాలు వినియోగం ఒకింత ఆందోళన కలిగించే స్థాయిలోనే కొనసాగుతోందని అన్నారు. ముఖ్యంగా అల్ఫాజోలం వినియోగంలో రాష్ట్రంలో మొదటి మూడు స్థానాలలో ఉన్న జిల్లాలలో నిజామాబాద్ ఒకటిగా ఉందని గణాంకాల ఆధారంగా వెల్లడించారు. జిల్లాలో గతేడాది గంజాయి సాగుకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదు కాలేదని, అయితే ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు గంజాయిని చేరవేస్తూ పలువురు విక్రయాలు జరుపుతున్నారని, అలాంటి వారిపై నిఘా పెడుతూ దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒడిశాలో పెద్ద ఎత్తున గంజాయి సాగు అవుతుండగా, ఆంధ్ర ప్రాంతం మీదుగా జిల్లాకు చేరుతున్నట్లు తెలుస్తోందని, ఈ మేరకు జిల్లా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామన్నారు. మత్తు పదార్థాల నియంత్రణ కోసం ఎక్సయిజ్ తదితర శాఖలకు తమ పోలీసు శాఖ ద్వారా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. ఆర్టీసీ బస్సుల ద్వారా కూడా స్మగ్లర్లు గంజాయి రవాణా చేసే అవకాశాలు ఉన్నందున తమ సిబ్బందిచే నిఘా ఉంచామని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. మకరందు, అదనపు డీసీపీ జయరాం, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య, ఆర్డీఓ రాజేంద్రకుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, డీటీసీ వెంకట రమణ, ఐ.బీ అధికారి ప్రసాద్, విద్య, వైద్య, అటవీ, రవాణా, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాస్టర్ మైండ్ పాఠశాల ముందు ఏబీవీపీ నాయకుల ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ జిల్లా కేంద్రంలో మంగళవారం డ్రైవర్ అజాగ్ర వల్ల బస్సు కిందపడి మృతి చెందిన నవ్యశ్రీ కి జరిగినటువంటి ప్రమాదం సందర్భంగా ఏబీవీపీ నాయకులు పాఠశాల ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు శశి మాట్లాడుతూ మాస్టర్ మైండ్ పాఠశాల యాజమాన్యం అజాగ్రత్త వల్ల నవ్య శ్రీ మృతి చెందిందని, పాఠశాల యాజమాన్యంను కఠినంగా శిక్షించి, పాఠశాలను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులు, డి ఈ ఓ పాఠశాల అనుమతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థి నాయకులను శాంతింప జేసారు.

## శ్రీ తిరుమల స్వామి దేవస్థాన చైర్మన్ పదవికి దరఖాస్తుల ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలోని ఉన్నటువంటి శ్రీ తిరుమల స్వామి దేవస్థానానికి దేవస్థాన చైర్మన్ పదవికి దరఖాస్తుల ఆహ్వానించారు.దేవాదాయ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఉత్తర్వుల మేరకు ట్రస్ట్ బోర్డ్ నియామకం గురించి ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు. చల్మెడ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నాళా పనులు వేగవంతం చేయాలి జీహెచ్ఎంసి అధికారులకు ఎమ్మెల్యే కృష్ణా రావు ఆదేశాలు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని నాలప్రక్షాళన వేగవంతం చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలను జారీ చేశారు..కూకట్పల్లి రంగదాముని చెరువు నుండి ప్రవహించే వర్షపు నీరు, డ్రైనేజీ నీరు స్వాన్ లేక్ మీదుగా కూకట్పల్లి నాలాలో కలిసే మార్గంలో నాలా సరిగా లేకపోవడం వలన భారీ వర్షాలు కురిసిన సమయంలో గత రెండు సంవత్సరాలుగా స్వాన్ లేక్ అపార్ట్మెంట్లోని వర్షం నీరు చేరి దాదాపు 200 కార్ల వరకు మునిగిపోయాయి. అదేవిధంగా ఈ నాల నుండి వచ్చే వర్షపు నీరు వలన కూకట్పల్లి డిపో వద్ద నీరు నిలిచిపోవడంతో బస్సుల రాకపోకలకు ఇబ్బందులు కలిగే విషయం గత రెండు సంవత్సరాలుగా చూస్తూనే ఉన్నామన్నారు. రంగదాముని చెరువు నుండి కూకట్పల్లి డిపో వరకు ఇరిగేషన్ అధికారులు, ఎమ్మార్వో , జిహెచ్ఎంసి అధికారులు సమన్వయం చేసుకొని మార్కింగ్ ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో నాలా పనులను పూర్తిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో స్వామి, టౌన్ ప్లానింగ్ సిపి ఉమాదేవి, ఏసిపి మల్లీశ్వర్, ఇరిగేషన్ ఈఈ నారాయణ ,మాజీ కార్పొరేటర్ బాబురావు తదితరులు పాల్గొన్నారు...

## ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన

### రాష్ట్రంలో ఏర్పాటైన ప్రజాపాలన ప్రజల విశ్వశానికి తగ్గట్టు పరిపాలన సాగిస్తుంది... జగదీశ్వర్ గౌడ్


టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు కబ్జా, చెరువులు అన్యాక్రాంతం విషయం సీఎం దృష్టికి తీసుకెళ్లారు అనంతరం నియోజక వర్గ అభి వృద్ధికి నిధులు మంజూరు చేయాలని డాక్టర్.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్య మంత్రి .ఏ.రేవంత్ రెడ్డి ని కలిసి విన్న వించిన శేరి లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన ప్రజాపాలన ప్రజల విశ్వశానికి తగ్గట్టు పరిపాలన సాగిస్తుందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా మీరు పర్యటించిన ప్రతి బస్తిలో ప్రజలు మీ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యల పరిష్కారానికి నిత్యం ప్రజలలో ఉంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ఇలానే ప్రజలలో ఉంటూ ప్రజలకు అన్ని పథకాలు అందేలా కార్యకర్తలను ముందుండి నడపాలని సీఎం సూచించారు..

## యాదయ్య కుటుంబానికి అండగా బండి రమేష్.. రెండు లక్షల బీమా చెక్కు అందజేత

### మీకు ఏ కష్టం వచ్చినా ఏ బాధ కలిగినా మీకు అండగా ఉంటా... కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్....



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గ బేగంపేట్ డివిజన్ శ్యామ్ లాల్ బిల్డింగ్ ప్రాంతంలోని తాతాచారి కాలనీ వాస్తవ్యులు స్వర్గీయ ఏ యాదయ్య యాదవ్ గత కొద్ది రోజుల క్రితం దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. వారు గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ పొందడం వలన వారికి కాంగ్రెస్ పార్టీ తరపున రెండు లక్షల రూపాయల బీమా పథకం చెక్కును, వారి నివాసానికి వెళ్లి వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సతీమణి విమల కు రెండు లక్షల రూపాయల బీమా చెక్కును అందజేసిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అందజేయడం జరిగింది. వారితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టి ముక్కల వెంకటేశ్వరరావు,ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి,తెలంగాణ స్టేట్ మహిళా అధ్యక్షురాలు పుష్ప రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు హెూసి తోచర్, బేగంపేట్ రమేష్, జైపాల్, నర్సింగ్ రావు, దయానంద్,భరత్ కుమార్,సురేష్,రమాదేవి తదితరులు పాల్గొనడం జరిగింది.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం : జగదీశ్వర్ గౌడ్

### మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు నా వంతు కృషి చేస్తా...జగదీశ్వర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు కృషి చేస్తాం, హామీని నిలబెట్టుకుంటాం శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్,మున్నూరు కాపులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు కొరకు నా వంతు కృషి చేస్తానని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నారు, బుధవారం ఉదయం 11 గంటలకు నల్లగండ్లలోని వారి నివాసంలో మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఆకుల బాలకృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గం అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, కలిసి వచ్చి ఇచ్చిన ఈ వినతి పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి అందజేస్తానని సానుకూలంగా స్పందించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## కూకట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### కాంగ్రెస్ నేత శేరి సతీష్ రెడ్డి

### రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి....శేరి సతీష్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి






కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపట్టిన భారత్ జూడో న్యాయ్ యాత్రకు సంబంధించిన వాహనాల స్టిక్కర్ను శేరి సతీష్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ చేపడుతున్న భారతీయుడ యాత్రను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. కూకట్ పల్లిలో కూడా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరావు, అరవింద్ రెడ్డి, కొమ్ము బాబు, సతీశ్, రావుఫ్, రాజ్ కుమార్, కిట్టు ,తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ రూరల్ సిఐ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సంపంగి సత్యనారాయణ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రూల్స్ సీఐగా సంపంగి సత్యనారాయణ గౌడ్ బుధవారం తన కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. జోనల్ ఇన్స్పెక్టర్ ఇంటిలిజెంట్ విభాగంలో విధులు నిర్వహించి బదిలీలో భాగంగా బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తన పరిధిలో శాంతిభద్రతల పరీక్షల కోసం పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయం సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల సమ్మె నోటీసు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బీడీ యాజమాన్య సంఘం బాధ్యులకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బీడీ కార్మికులు కూడా పాల్గొంటారని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక 4 కోడ్ లను మోడీ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. కనీస వేతనాల చట్టం ప్రకారం ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతనాలను సవరించాలన్నారు. కానీ నేటికి 12 సంవత్సరాలు గడిచిపోతున్న గత రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను సవరించలేదన్నారు. తద్వారా బీడీ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వేతన సవరణ చేయాలన్నారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీలు చుట్టే కార్మికులకు, బట్టివాలా, చెన్నివాల, సార్టర్, ప్యాకర్స్, వాచ్మెన్ తదితర నెలసరి వేతన కార్మికులందరికీ నెలకు 4000/- రూపాయల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-02-24)fffg_times of varha main (13-2).qxd 2/1/2024 5:00 AM Page 4



# ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి పొంగులేటి

## కళ్యాణలక్ష్మి, చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



బుధవారం రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజక వర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి పథక లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి పథకం క్రింద కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన 43 మంది లబ్ధి దారులకు రూ. 1,00,116ల చొప్పున చెక్కులను అందజేసినట్లు అన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ చేపట్టి, ప్రజల నుండి వినతులు స్వీ కరించారు. నేలకొండపల్లి మండలం చెరువు మాధారం గ్రామానికి చెందిన రైతులు 110 ఎకరాల్లో అంకుర్ వరి విత్తనాలు సాగుకు విత్తగా, 60 రోజుల్లోనే ఈనిందని, న్యాయం చేయాలని రైతులు మంత్రిని కోరగా, వ్యవసాయ శాఖ జెడి తో ఫోన్లో మాట్లాడి, విచారణ చేసి,కంపెనీపై చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని, నకిలీ, నాసి రకం విత్తనాలు ఇస్తే పిడి యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. సర్వే పరీక్ష ఉత్తీర్ణత పొందిన ప్రయివేటు సర్వేయర్లకు తగు పరీక్ష చేపట్టి, లైసెన్స్ ఇవ్వాలని జెడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సను మంత్రి ఆదేశించారు. సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తుదారులు రాగా, సదరం క్యాంపు చేపట్టి, వైకల్యం ఉన్న వారికి సర్టిఫికెట్ అందజేయాలని మంత్రి తెలిపారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామం చెరువు శిఖం, పట్టా భూముల సమస్యను సర్వే చేసి పరిష్కరించాలన్నారు. కూసు మంచి మండలం రాజుపేట గ్రామంలో ఖబరస్థాన్ కి ప్రహారి గోడ, 2 విద్యుత్ స్తంభాలు అవసర మున్నట్లు, వీటికై చర్యలు తీసుకోవాలన్నారు. 11కెవి, 22కెవి లకు షిఫ్టింగ్ నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులను ప్రతి పాదనలు సమర్పించాలన్నారు. తిరుమలాయ పాలెం మండలం కేశవాపురం గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా కు సంబంధించి, వెంటనే చర్యలు తీసుకో వాలని ఆర్డీవోను మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ, దేవాదాయ భూమి ఒక్క గజాన్ని వదిలే ప్రసక్తి లేదని, ఫెన్సింగ్, రక్షణ ఏర్పాట్లు చేసి, అన్యా క్రాంతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం తీర్థాల, కూసుమంచి శివాలయం జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా పకడ్బందీ చర్యలు చేపట్టాల న్నారు. కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని, త్రాగునీటికీ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జాతరలకు వచ్చే రహదారుల ప్యాచ్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. గత జాతరల కంటే మంచిగా, ఎలాంటి లోతుపాట్లు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఆర్ అండ్ బి ఇఇ కె. శ్యామప్రసాద్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, ఎడి ఫిషరీస్ ఆంజనేయ స్వామి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, వ్యవ సాయ, విద్యుత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు రాజకీయంగా ఎదిగినప్పుడే సమస్యల పరిష్కారం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మున్నూరు కాపులు రాజకీయంగా ఎదిగినప్పుడే మున్నూరు కాపులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పార్లమెంటు సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. దిల్ సుక్ నగర్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం ఏడుపాయల వన దుర్గ భవాని సన్నిధిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గౌరవ అధ్యక్షులు తోట రాజు పటేల్, అధ్యక్షులు అనంతుల నవీన్ పటేల్, ప్రధాన కార్యదర్శి చక్రం నాగరాజు పటేల్, కోశాధికారి అక్కినపల్లి వేణుగోపాల్ పటేల్, ఉపాధ్యక్షులు బాకారం సత్యనారాయణ పటేల్, కార్యదర్శి పుటం విజయేందర్ పటేల్, కార్యనిర్వాహణ కార్యదర్శి మామిడి అశోక్ పటేల్, చిరంజీవి వెంకటేశ్వర్లు పటేల్, బండారి సురేష్ పటేల్, ఎన్నం శ్రీనివాస్ పటేల్, బీరం శ్రీధర్ పటేల్, గోపాల విజయలక్ష్మి పటేల్, దొండ బోయిన విజయలక్ష్మి పటేల్, మారబోయిన లక్ష్మణ్ పటేల్, అనికేత్ పటేల్ ప్రమాణ స్వీకారం చేశారు. పులిపాటి త్రివేది పటేల్, ఎక్క రమేష్ పటేల్, సింగం రాజు పటేల్, తమనబోయిన విష్ణుమూర్తి పటేల్, తోట సత్యనారాయణ పటేల్, ఆవుల సత్యనారాయణ పటేల్, జాల రాధాకృష్ణ పటేల్, అనంతుల శ్రీనివాస్ పటేల్, ఆవుల రామారావు పటేల్ తదితరులు ప్రమాణస్వీకారోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నియామక పత్రాలు అందుకునేందుకు స్టాఫ్ నర్సలను పంపిన అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్టాఫ్ నర్స్ లు నియామకాల పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకునేందుకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం కు జిల్లాకు చెందిన 93 మందిని రెండు బస్సులలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాను సారం జిల్లా అధికారులు బుధవారం ఉదయం పంపించారు. ఈ సందర్భంగా ద్యోగులకు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం శుభాకాంక్షలు తెలిపింది. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ అధికారి అంబరీష, ఉద్యాన వన శాఖ అధికారి సూర్య నారాయణ,డిప్యూటీ సీఈఓ నర్మద,కలెక్టరేట్ ఏవో వెంకట రమణ, మహ బూబాబాద్ తాసిల్దార్ భగవాన్ రెడ్డి ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి స్విమ్మింగ్ పూల్ పునః ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ స్విమ్మింగ్ పూల్ నేటి నుంచి పునః ప్రారంభం కానుంది. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ స్విమ్మింగ్ పూల్ ప్రతి సంవత్సరం శీతకాలంలో ఒక నెల రోజులపాటు సేవలు నిలిపివేస్తుంటారు. ఇందులో భాగంగానే ఏడాది పాటు నిర్విరామంగా నిర్వహించే ఈ స్విమ్మింగ్ పూల్ లో అంతర్గత మరమ్మతులు చేస్తారు. అదేవిధంగా అవసరమైన చోట రంగులు, ఇతర మరమతు పనులు పూర్తి చేస్తారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు, అదేవిధంగా సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు స్విమ్మింగ్ పూల్ పనిచేసే సమయాలను నిర్వహిస్తారు. అయితే నీటి శుద్ధి ఇతర కార్యక్రమాల దృష్ట్యా ప్రతి మంగళవారం సెలవు దినంగా ప్రకటిస్తారు. గత జనవరి 1 నుంచి 31 వరకు ఈ స్విమ్మింగ్ పూల్ లో మరమతులన్నింటినీ పూర్తి చేశారు. ఫిబ్రవరి 1న ఉదయం పునః ప్రారంభించి 6 గంటల నుంచి అందుబాటులోకి తెనున్నారు.

# శేష జీవితాన్ని ఆనందంగా జీవించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉద్యోగి రిటైర్మెంట్ అనంతరం ఆయన శేష జీవితాన్ని ఆయన సతీమణి ఇరువురు ఆనందంగా జీవించాలని ఏరియా స్టోర్స్ ఎస్ఈ పైడిశ్వర్ ఆకాంక్షించారు. ఏరియా స్టోర్స్ లో సర్ఫేస్ జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహించి, బుధవారం పదవి విరమణ పొందుతున్న జక్కుల శ్రీనివాస్ ఆయన సతీమణి స్వరూప లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, స్వరూప దంపతులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రం, బహుమతులు, జ్ఞాపకను అందజేశారు. అనంతరం పైడిశ్వర్ మాట్లాడుతూ, శ్రీనివాస్ క్రమశిక్షణ గల కార్మికుడని, క్రమశిక్షణతో తన విధులు నిర్వహించి, పూర్తి ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడం అభినందనీయమని కొనియాడారు. శ్రీనివాస్ ను ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకొని, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని జీవిస్తూ, ఎల్లప్పుడు రక్షణతో విధులు నిర్వహించాలన్నారు. అనంతరం ఏరియా స్టోర్స్ సిబ్బంది, ఏఐటీయూసి, ఐఎన్టీయూసీ, నాయకులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, ఆయన సహచర ఉద్యోగులు, మిత్రులు, కాంట్రాక్ట్ కార్మికులు శ్రీనివాస్, స్వరూప దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా స్టోర్స్ సిబ్బంది శశిధర్, వెంకటేశ్వర్లు, పరుశురాం, గోలి సత్యనారాయణ, డి నాగేష్, ఎస్కే బాబా, జే శశిధర్, కాసర్ల సత్యనారాయణ, ఎస్ రంజిత్, ఏఐటియుసి నాయకులు కే ఓదేలు, శ్రీనివాస్, నాగమణి, అరుణ, ఐఎన్టియుసి నాయకులు డి కిషోర్, ఏ సమ్మయ్య, సుగుణాకర్, శ్రావణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పథకాల లబ్ధిని సక్రమంగా గిరిజనులకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

గిరిజనల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల లబ్ధిని సక్రమంగా గిరిజనులకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం ప్రాజెక్టు అధికారి ప్రతీక్జైన్తో కలిసి సిఎం గిరివికాసం, ప్రధానమంత్రి ఆది ఆవాస్ గ్రామయోజన, ట్రైకార్ పథకాలు, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ (డిఎల్సి) పరిధిలో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎంఏఏజివై పథకంకు మొదటి దశ రూ.2 కోట్లతో మంజూరు చేసిన ఇంజనీరింగ్ మరమ్మత్తుల పనుల పురోగతిపై వివరాలను తెలుసుకొని మిగులు వేగవంతం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. , రెండవ దశకు సంబంధించి రూ.2 కోట్ల 40 లక్షలతో చేపట్టనున్న ప్రతిపాదిత పనుల నిమిత్తం ఆయా శాఖల వారీగా వివరాలను సమీక్షించారు. గిరిజనుల ఆర్థిక స్వావలంభన కొరకు ట్రైకార్ పథకం క్రింద 2020%--%21 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి యూనిట్ల స్థిరీకరణలో పెండిరగ్ యునిట్లపై ప్రత్యేక దృష్టిసారించి వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్కు సంబంధించి కొనిజర్ల, సింగరేణి, రఘునాథపాలెం మండలాలకు సంబంధించి పోడు పట్టాలు పొందిన గిరిజనులు సాగునీటికి బోర్వెల్స్ అనుమతించగలరని, మట్టి రోడ్లను నిర్మించవలసినదిగా సమర్పించిన దరఖాస్తులను కమిటీ పరిశీలనచేసి ఆమోదించడం జరిగింది. వన్యమృగాలను వేటాడటం నిషేదమని, చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, జిల్లా అటవిశాఖ అధికారి సిద్దార్థ విక్రమ్సింగ్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏ.పి.ఓ డెవిడ్రాజ్, అటవి, నీటిపారుదల, విద్యుత్, వైద్య, వ్యవసాయ, పంచాయితీరాజ్, రహదారులు భవనాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.6 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట



మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం చల్మెడ గ్రామంలో జడ్పీటీసి నిధులు 6 లక్షల రూపాయలతో డ్రైనేజీ పనులు జడ్పిటిసీ పంజా విజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెప్పేట నర్సింహా రెడ్డి, కొబ్బరి కాయ కొట్టి డ్రైనేజి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా సర్పంచ్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ పనులకు జడ్పీటీసీ నిధులు మంజురు చేసినందుకు ధన్యవాదములు తెలిపారు..

# ఏరియాలో 95శాతం బొగ్గు ఉత్పత్తి

## ఏరియా జిఎం ఏ మనోహర్



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

ఏరియాలో జనవరి మాసంలో 95శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనవరి నెలలో ఏరియాలో సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమం గురించి వివరించారు. జనవరి మాసంలో ఏరియాలోని కేకే 5 గని 103శాతం, కాసీపేట గని 32శాతం, కాసిపేట-2 గని 32శాతం, శాంతిఖని గని 18శాతం,కేకే ఓసిపి 90శాతం, ఆర్కే ఓసిపి 147శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన వివరించారు. జనవరి నెలలో భూగర్భ గనుల ద్వారా కేవలం 39శాతం ఉత్పత్తి సాధించగా, ఓసిపి ల ద్వారా 115శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏరియా ఉత్పత్తి లక్ష్యంలో జనవరి మాసం వరకు 88శాతం లక్ష్యాన్ని సాధించామని వివరించారు. జనవరి మాసంలో 2.55లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయగా, 59రేకులతో 2.37లక్షల టన్నుల బొగ్గును రైలు మార్గం గుండా రవాణా చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జనవరి నెలలో 0.18లక్షల టన్నుల బొగ్గును రోడ్డు మార్గం గుండా రవాణా చేయడం జరిగిందని తెలిపారు. జనవరి మాసంలో 34.19లక్షల క్యూబిక్ మీటర్ల ఓబిని వెలికితీయడం జరిగిందన్నారు. ఏరియాలోని ఆర్కేపి ఓసిపి,కేకే 5 గనులు సెప్టెంబర్ మాసంలో 100శాతానికి పైగా బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని, ఆయా గనుల అధికారులకు, సూపర్వైజర్లకు, ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఏరియాలో మిగిలిన గనులు సైతం ఉత్పత్తిలో పుంజుకొని, తమకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించి, ఏరియాను ప్రగతి పథంలో నడపడానికి అందరూ కృషి చేయాలన్నారు. ఏరియాలో భూగర్భ గనులు ఉత్పత్తి లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్నాయన్నారు. ఏరియాలో ఉత్పత్తి లక్ష్యసాధన మరింత మెరుగుపరుచుటకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ, సంస్థ ఉత్పత్తిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సింగరేణి వ్యాప్తంగా జనవరి మాసంలో ఆర్జీ 1, ఆర్జీ 2, ఆర్జీ 3, ఆడ్రియాల, శ్రీరాంపూర్ ఏరియాలు 100శాతానికి పైగా ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాయని తెలిపారు. అదేవిధంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇల్లందు, మణుగూరు, ఆర్జీ 3, బెల్లంపల్లి ఏరియాలు 100 శాతానికి పైగా ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఈ అండ్ ఎం నాగరాజు, ఎఫ్ అండ్ ఏ డివైజిఎం ఆర్వీఎస్ఆర్కె ప్రసాద్, సివిల్ డిజిఎం శ్రీనివాసులు, ఐఈడి డిజిఎం రాజన్న, డివైపిఎం లు మైత్రేయ బంధు, ఎండి ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

## రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, రెవెన్యూ, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొని రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. ప్రమాదాల తీవ్రత గురించి పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలుపుతూ, గడిచిన 2023 సంవత్సరంలో జిల్లాలో 767 రోడ్డు ప్రమాద ఘటనలు చోటుచేసుకుని 337 మంది మరణించారని, 203 మంది తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. 2022 సంవత్సరంలో 674 రోడ్డు ప్రమాద సంఘటనల్లో 340 మంది మృత్యువాత పడ్డారని అన్నారు. అత్యధికంగా డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ,జిల్లా మీదుగా నాలుగు ప్రధాన జాతీయ రహదారులు వెళ్తుండడం వల్ల నేషనల్ హైవేలపై తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎంతో విలువైన నిండు ప్రాణాలు కాపాడేందుకు అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు.ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, యాక్సిడెంట్లకు దారి తీస్తున్న కారణాలను గుర్తించాలన్నారు.పోలీస్,ఆర్ అండ్ బీ,రోడ్ ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాలను నివా రించా లన్నారు.ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు సహా ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇతర పట్టణాల్లోనూ ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.డివైడర్లు, ఐలాండ్ ల వల్ల ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయా అన్నది గుర్తించాలన్నారు. సమా వేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్,అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు,అదనపు డీసీపీ జయరాం,ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య,ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్,పంచాయతీరాజ్ అధికారులు బావన్న,శంకర్, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, ట్రాఫిక్ ఏ.సీ.పీ నారాయణ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, పలువురు ద్విచక్ర వాహన దారులకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా హెల్మెట్ లు పంపిణీ చేశారు.

TIMES OF VARTHA (01-02-24)fffg_times of varha main (13-2).qxd 2/1/2024 5:00 AM Page 5






టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
01-02-2024




# మీ ఆశీర్వాదం ఉంటే.. గ్రామ అభివృద్ధికై అనునిత్యం మీ వెంటే

**ఆదరించారు అభిమానించారు... మీరు ఆకాంక్షిస్తే, మళ్లీ మీ సేవలోనే...**

**సర్పంచ్ పాము నాగేశ్వరి శ్రీకాంత్ కు ఘన సన్మానం...**





టైమ్స్ ఆఫ్ వార్త – సిద్దిపేట జిల్లా ప్రతినిధి.
సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో సర్పంచ్ ని పాలకవర్గం మరియు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు...బుధవారం రోజుతో సర్పంచ్ల యొక్క పదవీకాలం ముగుస్తున్న నేపథ్యాన్ని పురస్కరించుకొని, గ్రామ చావడి వద్ద తంగళ్ళపల్లి గ్రామ సర్పంచ్ పాము నాగేశ్వరి-శ్రీకాంత్ ని గ్రామ వార్డు సభ్యులు, సెక్రటరీ, గ్రామస్థాయి ఉద్యోగులు, గ్రామ పెద్దలు, మరియు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ పాము నాగేశ్వరి- శ్రీకాంత్ మాట్లాడుతూ...మాపై నమ్మకంతో రెండు పర్యాయాలు మమ్ములను సర్పంచ్ గా గెలిపించి, పది సంవత్సరాలపాటు గ్రామానికి సేవ చేసే అదృష్టాన్ని మాకు కల్పించినందుకు తంగళ్ళపల్లి గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలుపుతూ, ఈ పదేళ్ల కాలంలో మా వల్ల ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే మీరంతా పెద్ద మనసుతో మన్నించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా గ్రామాభివృద్ధిలో మాకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించి వెన్నంటి ఉన్న గ్రామ పెద్దలకు, వార్డు సభ్యులకు, పంచాయతీ సెక్రెటరీ కి, గ్రామస్థాయి ఉద్యోగులకు, ప్రజా ప్రతినిధులకు, గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలపడం జరిగింది, కార్యక్రమంలో భాగంగా మా వెంట వెన్నంటి ఉన్న గ్రామ వార్డు సభ్యులకు, గ్రామానికి మాతోపాటు సేవలందించిన గ్రామస్థాయి ఉద్యోగులను, పారిశుద్ధ్య కార్మికులను గ్రామ సర్పంచ్ కృతజ్ఞతా పూర్వకంగా సన్మానించడం జరిగింది.గ్రామ ప్రజలు సభను ఉద్దేశించి మాట్లాడుతూ... మా గ్రామాన్ని ఈ పది సంవత్సరాల కాలంలో ఎంతగానో అభివృద్ధి చేశారని, ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి ఆదుకున్నారని తెలుపుతూ, భవిష్యత్తులో మీరు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆ భగవంతుని కృప మీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాం అని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోనే శేఖర్, ఉపసర్పంచ్ తడిసిన నారాయణ రెడ్డి, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, సెక్రటరీ రమేష్, గ్రామస్థాయి ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సన్మానించిన యూనివర్సిటీ ఎన్ఎస్యుఐ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డిని డిచ్పల్లిలోని తెలంగాణ యూని వర్సిటీ ఎన్ ఎస్ యు ఐ నాయ కులు సన్మానించారు. తెలంగాణ విశ్వ విద్యాలయానికి మొట్ట మొదటి సారిగా విచ్చేసిన స్థానిక శాసన సభ్యులు డాక్టర్ రేకుల పల్లి భూపతి రెడ్డిని తెలంగాణ విశ్వ విద్యా లయ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, యూని వర్సిటీ ప్రధాన కార్య దర్శులు రాజేందర్,బానోత్ సాగర్ నాయక్, చౌదర్పల్లి నవీన్ కుమార్,అనిల్ నంద పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆలోచన విధానం మారాలి

**తల్లీ,తండ్రులరా ఓ సారి గమనించగలరు..?**

**విద్యార్థి సంఘాం నాయకులు జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్..**



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:
ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిల్లలకూ ఏమివిస్తునాం దాని వాళ్ల అవసరం ఎంత వరకు ఉందాని వారి పిల్లల తల్లీ,తండ్రులు తెలుసు కోవాలని విద్యార్థి సంఘాం నాయకులు జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చిన్న వయసులో అవసరానికి మించి ఖరీదైన స్మార్ట్ ఫోన్లు, డబ్బులు, బైకులు, కార్లనూ ఇచ్చి పాఠశాలకూ,కళాశాలలకు వెళ్లి క్రమశిక్షణతో చదవమంటే ఎలా చదువుతారు జీవితంల్లో ఎలా ఎదుగుతారని ఆయన అన్నారు. అందుకని పిల్లల విషయంల్లో తల్లీ,తండ్రులు ఆలోచన విధానం మారాలని, పిల్లల పక్కదారి పట్టడానికి వారి చుట్టు పక్కల పరిస్థితులు నమ్మకం ద్రోహం చేసే వారి స్నేహితులు కూడ కారణమవుతారని ఆయన పేర్కొన్నారు. పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ఒక ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడీశ్వర్ ను సన్మానించిన స్టోర్స్ ఉద్యోగులు



టైమ్స్ ఆఫ్ వార్త – మందమర్రి:
ఇటీవల నిర్వహించిన కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) ఎన్నికల్లో ఏరియా నుండి ఏరియా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఏరియా స్టోర్స్ ఎస్ఈ పైడీశ్వర్ ను బుధవారం స్టోర్స్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్టోర్స్ ఉద్యోగులు, మహిళ ఉద్యోగులు ఆయనను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పైడీశ్వర్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించిన సింగరేణి అధికారులకు, తనతో పాటు విధులు నిర్వహిస్తూ, తన అభ్యున్నతి కోరుకుంటున్న స్టోర్స్ ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా స్టోర్స్ సిబ్బంది గోలి సత్యనారాయణ, కే ఓదెలు, ఎస్కె బాబా, జై శశిధర్, కాసర్ల సత్యనారాయణ, ఎస్ రంజిత్, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పైడీశ్వర్‌ను సన్మానించిన ఏఐటీయూసి నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త – మందమర్రి:
ఇటీవల నిర్వహించిన కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఎంఓఏఐ) ఎన్నికల్లో ఏరియా నుండి ఏరియా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఏరియా స్టోర్స్ ఎస్ఈ పైడీశ్వర్ ను బుధవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) స్టోర్స్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసి నాయకులు శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందించి,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఏటియుసి స్టోర్స్ ఫిట్ కార్యదర్శి కే ఓదెలు మాట్లాడుతూ,సిఎంఓఏఐ ఎన్నికల్లో ఏరియాకు చెందిన అన్ని పదవులకు పోటీ నెలకొనగా, ఏరియా స్టోర్స్ ఎస్సీ పైడిశ్వర్ కు మరో అధికారికి మాత్రం పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆయనపై అధికారుల గల నమ్మకమే నిదర్శనమని కొనియాడారు. ఆయన ఇదే విధంగా మరిన్ని ఉన్నత పదవులు పొందుతూ,అటు అధికారులకు ఇటు కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏరియా స్టోర్స్ ఏఐటీయూసి అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శికె శ్రీనివాస్,శ్రీశైలం,నాగమణి,అరుణ,స్టోర్స్ సిబ్బంది,మహిళా పాల్గొన్నారు.

# ఏఎస్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గురుకుల పరీక్ష విద్యార్థులకు మోడల్ ఎంట్రెన్స్ టెస్ట్



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బుధవారం ఏఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు .గురుకుల విద్యాలయాల్లో ఐదో తరగతి ప్రవేశాలకు నిర్వహించనున్న పరీక్షలు విద్యార్థులకు అవగాహన భయం పోగొట్టేందుకు ఏఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాయి కీర్తి జూనియర్ కళాశాలలో ఆదివారం నాలుగో తేదీ రోజున ఉదయం 10 గంటలకు మోడల్ టెస్టు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యాల సంతోష్ పేర్కొన్నారు. ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అందరూ ఈ పరీక్షను హాజరై సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే రాయడానికి అనుమతి ఉంటుంది. అందుకనిరిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 7386965601 నెంబర్ కు కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ జిల్లా నాయకులు రొటే సాయిలు,వాగ్మరే బాల్ రాజ్,కుమ్మరి సాయి కుమార్,కల్లేటిసాయిలు,దర్శనంపర్వయ్య ,రాజుతదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన కార్మికులకి కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ద్వారా

**ఎక్స్గ్రేషియా సహాయక కార్మిక కమీషనర్ జగదీష్**



టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
అసంఘటిత రంగాల్లో పనిచేస్తూ ఈ- శ్రమ్ పోర్టల్ లో పేరు నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు చనిపోయినా, శాశ్వత అంగ- వైకల్యం పొందిన అసంఘటిత రంగ కార్మికులకి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఎక్స్గ్రేషియా అందిస్తున్నదని జిల్లా కార్మిక శాఖ కమిషనర్ జగదీష్ నేడు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన క్రింద 26/08/2021 నుంచి 31/03/2022 మధ్య ఈ-శ్రమ్ పోర్టల్లో పేరు నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు చనిపోయినా(లేక)శాశ్వత అంగ వైకల్యం పొందిన అసంఘటిత కార్మికుల నామినిలకు/కార్మికులకి ఎక్స్ గ్రేషియా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నదని మరణించిన కార్మికుల నామినులకు 2 లక్షలు, అంగ వైకల్యం పొందిన కార్మికులకి రూ. 1లక్ష అందిస్తుంది. కావున మహబూబాబాద్ జిల్లా లోని అర్హులయిన అసంఘటిత కార్మికులు తేది. 12/02/2024 సాయంత్రం 5 గం.లలోపు ధరఖాస్తు తో పాటు మరణం ధ్రువపత్రం, ఆధార్, ఈ శ్రమ్ కార్డ్ ఎఫ్ ఐ ఆర్ పంచనామా పోస్టుమార్టం రిపోర్ట్ నామిని, బ్యాంక్ అకౌంట్ వివరాలు జతచేసి సహయక కార్మిక కమీషనర్ కార్యాలయం, ఎఫ్ - 24, ఐడి ఓసి కాంప్లెక్స్ లో అందచేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ధూప, దీప, నైవేద్య పూజరుల క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి
ధూప, దీప, నైవేద్య పూజారుల నూతన సంవత్సరం క్యాలెండర్ ను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దేవాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు జె రాచప్ప మాట్లాడుతూ పూజారి వ్యవస్థ పటిష్టం కావాలన్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అంజన్న మాట్లాడుతూ చాలా రోజులుగా అర్చకుల జీతాలు సరి పోక బాధ పడ్డారని, ఇపుడు కొంత పర వాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శంకరప్పకు సంగమేశ్వర్ కృతజ్ఞతలు తెలియ జేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీర్ల వంచ కృష్ణమాచార్యులు మాట్లాటడుతూ మనం అందరం ఒక్కకుటుంబం మాదిరిగా ఉండాలన్నారు. బేద,విభేదాలు కుల, వైషమ్యాలు లేకుండా అందరం పూజారి కులం కలిసి ఉండాలన్నారు. ఎవరైనా పూజా విధానాలు తెలియకుండా ఉంటే బయపడనవసరం లేదన్నారు. ఎందుకంటే మన వేద పాఠశాలలో చిన్న, పెద్ద అనే బేధం లేకుండా వచ్చి ఉచితంగా నేర్చుకోవచ్చని తెలిపారు. శ్రీ రామకృష్ణ వైదిక ధర్మ పీఠం స్మార్త ఆగమ వేద సంస్కృత పాఠశాల వారు కేవలం హిందూ ధర్మ కర్తవ్యం పని చేస్తుందన్నారు.రమేష్ మహారాజ్ గురువు పాఠశాల వారికీ ధన్యవాదములు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ శివ స్వామి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ శర్మ, రఘు శర్మ, అరవింద్ శర్మ,సలహాదారుడు కిరణ్ కుమార్ శర్మ, దత్తాత్రేయ శర్మ, గణేష్, రాజేందర్, భాస్కర్, సునీల్, కాంత్, ఉమ్మడి జిల్లా పూజారులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.


# స్వామి వివేకానంద దేశభక్తి నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ కాపర్తి గురుచరణం**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ
స్వామి వివేకానంద దేశభక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ పాపర్తి గురు చరణం పిలుపునిచ్చారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా న్యాయవాద పరిషత్ ఇందూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కోర్టు ఆవరణంలోని బార్ అసోసియేషన్ హాల్ లో జరిగిన యంగ్ అడ్వకేట్స్ మీట్ కార్యక్రమానికి ప్రధాన వక్త వచ్చేసిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ కాపర్తి గురు చరణం మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద దేశభక్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. స్వామి వివేకానంద హిందూ ధర్మం వేదం ఉపనిషత్తులను గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని, చికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమయంలో భారతదేశ హిందూ ధర్మాన్ని గొప్ప తనాన్ని చాటి చెప్పారని,ప్రపంచంలోని అన్ని మతాలు మానవ కల్యాణాని కోరు కుంటున్నాయని,వాటికోసం కృషి చేయాలని పేర్కొన్నారు.దేశంలో మాతృభాషలోని విద్యా అభ్య సించడం జాతీయ విద్యా విధానంతోనే త్యాగం సేవ దేశభక్తితో విద్యార్థులు దేశ అభివృద్ధికి తోడ్పడుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షుడు బండారి కృష్ణానద్,ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ గౌడ్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవిదాస్ చందక్,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు రాజేందర్ రెడ్డి,సీనియర్ న్యాయవాదులు రాజ్కుమార్ సుబేదార్,చింతకుంట సాయి రెడ్డి,మనిక్ రాజ్,నరేందర్ రెడ్డి,బిట్ల రవి,ఉదయ్ కృష్ణ, వసంతరావు, రంజిత్,సుతారి,బాలాజీ,నారాయణ్ దాస్, చిన్యా నాయక్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7 ,8, తేదీల్లో సదరం శిబిరాలు



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:
కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిబ్రవరి 7 ,8, తేదీల్లో దివ్యాంగుల వికలాంగత్వం నిర్ధారణ కోసం సదరం శిబిరాలను ఏర్పాటు చేసినట్లు డిఆర్ డి ఓ సాయన్న బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు . ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు శిబిరాలు జరుగుతాయని పేర్కొన్నారు. శిబిరానికి హాజరయ్యే వారు ఫిబ్రవరి 3న మీసేవ, ఆన్లైన్ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకుని టోకెన్లు పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అంగన్వాడీ కేంద్రంలో అవగాహన శిబిరం




టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:
బాన్సువాడ పట్టణం లోని శాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో గర్భీ నీ లుకు, ప్రజలకు ఆరోగ్యం, సీజనల్ వ్యాధుల పట్ల, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో బాన్సువాడ ప్రభుత్వ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు. స్వర్ణలత లెక్చరర్, అంగన్వాడీ టీచర్ అరుణ, ఆయమ్మ , గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మండలి సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన బి. మహేష్ కుమార్ గౌడ్

**శుభాకాంక్షలు తెలియజేసిన బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు...**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి
తెలంగాణ రాష్ట్ర మండలి సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసిన బి.మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలసి మీ పదవీ కాలం విజయ వంతం గా ప్రతి భావంతంగా పూర్తి చేయాలనీ, మన స్ఫూర్తిగా కోరు కుంటూ, శాలువా తో సత్కరించి, శుభా కాంక్షలు తెలియ జేసిన కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం బిబ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు...

TIMES OF VARTHA (01-02-24)fffg_times of varha main (13-2).qxd 2/1/2024 5:00 AM Page 6





# ఉత్తమ కథనాలకు సలాంధ్ర అవార్డు

## మార్పునకు పునాది వేయాల్సిందిగా మీడియాలోనే దళిత సమాజం కోసం దళిత జర్నలిస్టులు పని చేయాలి

## ఐడిజేఎన్ చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




సమాజంలో ఏ మార్పు రావాలన్న ముందు మీడియాలో మార్పు రావాల్సిన అవసరం ఉందని, అందు కోసం దళిత జర్నలిస్ట్లు ముందు వరసలో ఉండి పని చేయాలని అంతర్జాతీయ దళిత జర్నలిస్ట్లు నెట్ వర్క్ (ఐడిజేఎన్) వ్యవస్థాపక చైర్మన్ మల్లేపల్లి లక్ష్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం నిజామాబాద్ లోని వంశీ హెూటల్ లో అంతర్జాతీయ దళిత మీడియా దినోత్సవము సభ జరిగింది. దళిత జర్నలిస్ట్లు ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ (డిజేఈడబ్ల్యుఎస్) దళిత జర్నలిస్ట్లు ఫెడరేషన్ (డిజేఎఫ్) నిర్వహణలో దళిత మీడియా దినోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా బుద్ధుడు, అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ.. ఈ దేశంలో మొట్ట మొదటి సారిగా డాక్టర్ బి. అర్. అంబేద్కర్ విదేశాలలో చదువు పూర్తి చేసుకొని వచ్చిన తర్వాత "మూక్ నాయక్" పత్రికను 1920 జనవరి 31న ప్రారంభించారన్నారు. అంతకు ముందే తమిళనాడులో పైసపడమల్ పత్రికను ప్రారంభించారని, రెండవ పత్రిక మూక్ నాయక్ పత్రిక స్థాపించారన్నారు. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన వారిలో కీలకమైన వ్యక్తి అంబేద్కర్ పత్రికను ఎంచుకున్నారని ఆయన చెప్పారు. అదేవిధంగా అమెరికాలోని బ్లాక్ జర్నలిస్టులు ఏర్పాటు చేసుకున్న సంఘం ఒబామా అధ్యక్షుడు కావడంలో కీలక పాత్ర పోషించారని అదే ఆదర్శంగా తీసుకొని ఎనిమిది దేశాల్లో దళిత జర్నలిస్ట్లు లను కలిసి అంతర్జాతీయ దళిత జర్నలిస్ట్లు నెట్ వర్క్ (ఐ డి జె ఎన్) ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంస్థ ముఖ్యంగా అయిదు అంశాలే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఈ సంస్థలో నిబంధనలకు లోబడి పని చేసే ఏ జర్నలిస్టు అయిన పని చేయవచ్చని, కుల మతాలకు అతీతంగా పని చేస్తున్నామని తెలిపారు. ఇక అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక స్థాపించిన సందర్భంగా దళిత సంఘాల కోసం పని చేసేందుకు ఈ జర్నలిస్టులు పని చేయాలని సూచించారు. అలాగే ఐ డి జే ఎన్ సెంటర్ ఫర్ దళిత స్టడీస్ (సి డి ఎస్) ఆధ్వర్యమలో దళిత జర్నలిస్ట్లు కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. అందుకు మొదటి నుంచి ప్రారంభిస్తామని అన్నారు. అలాగే సలాంధ్ర అవార్డును ప్రకటిస్తామని, ఎంపిక అయిన వారికి రూ.10 వేల బహుమతి అందజేస్తామని తెలిపారు. అనంతరం నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ నిజంగా ఇప్పటికీ కనిపించని అంటారాని తనం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజం పట్లబాధ్యతతో పని చేసే జర్నలిస్టులు అందులో దళిత జర్నలిస్ట్లు పరిస్థితి ఇలా ఉందంటే నమ్మ శాఖ్యంగా లేదని అన్నారు. దళిత జర్నలిస్ట్లు కోసం ఐ డి జే ఎన్ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ డి జే ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాకాల నర్సింలు సభాధ్యక్షత వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా ఐ డి జె ఎన్ రాష్ట్ర కన్వీనర్ మంద జనార్దన్, రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల సంజీవ్, మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాగరాజు, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ, డి జే ఎఫ్ జిల్లా నాయకులు సుభాష్ వాగ్మారే, సాగర్, సాయిరాం, శంకర్ లతో పాటు నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల దళిత జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కోదండరాంకు కేసీఆర్, కేటీఆర్ లు క్షమాపణ చెప్పాలి

## టీజేఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

తెలంగాణ జన సమితి (టిజేఎస్) అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం కు బిఆర్ఎస్ నాయకులు కేసిఆర్, కేటీఆర్ లు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని టీజేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బి బాబన్న డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో టీజేఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రొఫెసర్ కోదండరాం ప్రమాణస్వీకారం జరగకుండా, కోర్టుకు వెళ్లి, తాత్కాలికంగా నిలిపివేసి, నియంత ఆనందం పొందుతున్న కేసీఆర్ నియంతృత వైఖరిని తెలంగాణ ప్రజలు చీకడుతున్నారని తెలిపారు. కేటీఆర్ సైతం కోదండరాం గురించి మాట్లాడుతుంటే ఇంతకన్నా దౌర్భాగ్యం ఏముందన్నారు. గడిచిన పది సంవత్సరంలో రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అవినీతిని కోదండరాం ఎక్కడ బయట పెడతారో అని భయంతో కోదండరాం ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకున్నారని ఆరోపించారు. ఉద్యమ నేపథ్యం, సామాజిక ఉద్యమ చరిత్రల గురించి మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్,కటిఆర్ లకు లేదన్నారు. టిజేఎస్ రానున్న పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ తో కలిసి బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెబుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజేఎస్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్,విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్,టిజేఎస్ రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ పాముల వెంకట్ సాయి,నాయకులు ప్రశాంత్ రెడ్డి,సంతోష్,అచ్యుత్ రావు,పి ధర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఇక బిజెపి గావ్ చలో

## పార్టీ వర్క్ షాప్ లో రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త ఎండల లక్ష్మీనారాయణ పిలుపు..

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాబోయే పార్లమెంటరీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిజెపి అధ్వర్యంలో గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం అభియాన్) కార్యక్రమం చేపట్టినట్టు గావ్ చలో అభియాన్ రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ తెలిపారు.జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అధ్యక్షతన పల్లెకు పోదాం అభియాన్ ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.పార్లమెంట్ ఎన్నికల్లో 51 శాతం ఓట్లే లక్ష్యంగా పనిచేయాలని,ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఇదేనని పేర్కొన్నారు. పల్లెల అభివృద్ధి ప్రధాని మోడీ నాయకత్వంలోనే సాధ్య మని,ప్రజలకు వివరించాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని వివరించాలన్నారు. పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు.పల్లెల్లోని గడప గడపకు బిజెపిని, ప్రధాని మోడీ విధానాలను చేర వేయాలన్నారు.పార్లమెంట్ ఎన్నికలయ్యే వరకు కార్యకర్తలు విశ్ర మించొద్దని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్కర్ లక్ష్మీ నారా యణ,గావ్ చలో అభియాన్ జిల్లా కన్వీనర్ స్వామి యాదవ్,జిల్లా సహ కన్వీనర్లు సందీప్ కుమార్,యామాద్రి భాస్కర్,పార్టీ మండల అధ్యక్షులు,అభియాన్ కన్వీనర్లు,సహ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఎస్ పోలీసు లైన్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## మండల విద్యాధికారి నాగేశ్వరరావు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రం లోని ఎంపీపీ ఎస్ పోలీసులైన పాఠశాలను బుధవారం మండల విద్యాధికారి పి. నాగేశ్వరరావు అకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధనతో పాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. పలు సూచనలు, సలహాలు అందించారు. ఆయన వెంట పాఠశాల ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, తదితరులు, ఉన్నారు

# పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్




టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టిసారించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులను సమాయత్తం చేయాలని, ప్రాథమిక విద్యా ప్రమాణాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ విద్యాశాఖా అధికారులను ఆదేశించారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవతరగతి గత సంవత్సరం ఫలితాలు, ఎఫ్ఎల్ఎమ్, డిశంబరు నెల పరీక్షా ఫలితాలపై సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, ఎఫ్ఎల్ఎన్ రిసోర్స్ పర్సన్స్ సిపిడి బృంధం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతంను బేరిజి వేసుకొని ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి నూరుశాతం ఫలితాలు సాధించే లక్ష్యంతో పాఠ్యాంశం వారిగా ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు ఎఫ్ఏ1,2 మార్కుల సాధన, ఎస్.ఏ1 లో 80 నుండి 100 శాతం సాధించిన విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి వారిని ఉత్తేజ పర్చాలన్నారు. పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఫలితాల సాధనకు పాఠశాల స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడానికి ఎఫ్ఎల్ఎమ్ కార్యక్రమాల అమలును పెంపొందించాలన్నారు. ఇంగ్లీషు మీడియం బోధనను పటిష్టంగా అమలు చేయుటకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. వర్క్‌బుక్స్, అభ్యాస దీపికాలు, ఐఎఫ్‌పిలు, ఇతర డిజిటల్ రిసోర్సెస్ వినియోగం తో విద్యార్థుల విద్యాప్రమాణాలను పెంపొందించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రతి విద్యార్థి నిపై దృష్టి సారించి వారిలో ఉన్న నిమ్నతను తొలగించి వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా ఆయ సబ్జెక్టుల ఉపాధ్యాయులతో పాఠ్యాంశంపై ఉన్న సందేహాలను నివృత్తి చేయించేలా చూడాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, ట్రైబల్ వెల్ఫేర్ డి.డి. విజయ వివిధ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో మూడు అంశాలపై ప్రత్యేక దృష్టిసారిస్తా

## స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




గత మూడు దశాబ్దాల స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగంగా పలు కారణాలవల్ల నిలిచిపోయిన వృద్ధాశ్రమం, మూడు అంశాలను పునర్ధరించి వాటిని తిరిగి పున ప్రారంభించే దిశగా కృషి చేస్తానని స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య అన్నారు. ఇటీవల తమిళనాడు రాష్ట్రంలోని ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీలో ఆయన సోషల్ సర్వీస్ పై డాక్టరేట్ పూర్తిచేసుకుని పట్టా అందుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధుల, జిల్లా పాలన యంత్రాంగం, స్నేహ సొసైటి సిబ్బంది ప్రతి ఒక్కరి సహకారంతో చేస్తున్న సమాజ సేవలకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ అందుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. మున్ముందు ప్రతి ఒక్కరి సహకారంతో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యంగుల పాఠశాలలో స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. జనవరి 27 వ తేదీ ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ తమిళ నాడు బోర్డ్ అడ్వైసర్ మాస్టర్ బాబు విజయన్, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మనొకరన్, ఆంధ్ర ప్రదేశ్ రిటైర్డ్ న్యాయమూర్తి హరిదాస్, అంకలజీ దెరపిస్ట్, డాక్టర్ శివప్ప కె.పి. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ద్వారా గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల, జిల్లా సహకారం, జిల్లా ప్రజల ప్రతి ఒక్కరి సహకారంతో గత 30 ఏళ్లుగా సమాజ సేవలో భాగంగా 1992 సంవత్సరంలో స్నేహ సొసైటీ అనే చిన్న సంస్థను స్థాపించి నిరాశ్రయులకు, వృద్ధులకు, దివ్యాంగులకు, ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు, బాలలకు, సమాజంలో హింసకు గురవుతున్న మహిళలకు న్యాయ సహాయం, ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. 30 ఏళుగా స్నేహ సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ తమిళనాడు ఈ గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో స్వతహాగా వృద్ధాశ్రమం, ఆర్టిజం సెంటర్, కంటి ఆసుపత్రి ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్నేహ సొసైటీ చేసే సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ఇప్పటి మాదిరిగానే సహకరించినట్టుగా రానున్న రోజుల్లో సహకరిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, నాన్సీ మంజుల, విమల సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గౌరవ డాక్టరేట్ స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్యకు రావడంతో స్నేహ సొసైటీ సిబ్బంది, అందుల వనరుల కేంద్రం సిబ్బంది, దివ్యాంగుల పాఠశాల సిబ్బంది, నిజామాబాద్ కు చెందిన ప్రముఖులు ఘనంగా సన్మానించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం



అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ. 135 లక్షల అంచనా వ్యయంతో రాజుపేట పెరికసింగారం ఆర్ అండ్ బి రోడ్డు నుండి గొర్రెలపాడు తండా వరకు చేపట్టే బిటి రోడ్డు పనులకు, రూ. 130 లక్షల అంచనా వ్యయంతో బొర్రినగూడెం(బూరెన్ గుట్ట తండా) నుండి గొర్రెలపాడు తండా వరకు బిటి రోడ్డు పనులకు, రూ. 20 లక్షల అంచనా వ్యయంతో లింగారం తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు, రూ. 15 లక్షల వ్యయంతో కూసుమంచి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో నిర్మించనున్న ప్రభుత్వ హెూమియో వైద్యశాల భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు సంబంధించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఒప్పందం ప్రకారం నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. అధికారులు పనుల పర్యవేక్షణ చేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యత నిస్తూ, ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. గ్రామాలకు రవాణాకు రహదారులు, గ్రామాల్లో అంతర్గత రహదారులు ఉండేలా చర్యలు చేపడతామన్నారు. గ్రామ పంచాయతీలకు భవనాల నిర్మాణం చేస్తున్నట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి స్వంత భవనం నిర్మిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తుందని, పేదలకు ఉచిత మెరుగైన వైద్యం అందేలా అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాల కల్పనతో పాటు, వైద్యులు, సిబ్బంది నియామకం చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగేలా వైద్యాధికారులు అందు బాటులో ఉండి, సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 247 సేవలకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఇఇ కె. శ్యామ్ ప్రసాద్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రాములు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
01-02-2024


## పంచాయతీ కార్మికులకు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీ కార్మికులని నా గురించి పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ వినోద ,ఎంపీటీసీ సభ్యులు సరోజినీ ,నాగరత్నం, నాగులంచ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు ,గ్రామస్తులు అంబటి వెంకటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య, మునుకుట్ల సుబ్బారావు, కంభం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## నాగులవంచలో పంచాయతీ పాలకవర్గ సభ్యులకు వీడ్కోలు




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో పదవీ విరమణ చేయబోతున్న సర్పంచ్ నాగమణి కి ,ఉప సర్పంచ్ వినోద్ కి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకి ,గ్రామస్తులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. వారిని పూలదండలు ,శాలవాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ వినోద ,ఎంపీటీసీ సభ్యులు సరోజినీ ,నాగరత్నం, నాగులంచ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు ,గ్రామస్తులు అంబటి వెంకటేశ్వరరావు, ఆలస్యం బసవయ్య, మునుకుట్ల సుబ్బారావు, కంభం నాగేశ్వరరావు ,కార్యదర్శి జయశ్రీ, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ట్రస్మా

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాద్ జిల్లా ట్రస్మా సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలల్లో నెలకొంటున్న సమస్యలను వివరించారు. దీంతోపాటు బడ్జెట్ ఇతర సమస్యలను వివరిస్తూ ఈ సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు జయసింహ గౌడ్, అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్సీలను సత్కరించిన విపుల్ గౌడ్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ శాసనమండలి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడి ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ ను ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్ మర్యాదపూర్వకంగా వారిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని శాసనమండలి ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసిఫ్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల పట్టాల పేరిట

# చిల్లర రాజకీయం చేస్తున్న కాంగ్రెస్

### ఆర్.ఎస్.ఎస్. జిల్లా కన్వీనర్ డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి...

టైమ్స్ ఆప్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో బీడీ కార్మికులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పిస్తామని కలిబొళ్ళు కబుర్లు చెప్పి వారిని మోసం చేస్తూ చిల్లర రాజకీయాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని రైతు సమన్వయ సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక బారాస నియోజకవర్గం కార్యాలయం ఆవరణలో స్థానిక బారాస ప్రజా ప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.గతంలో మాజీ స్పీకర్ బీడీ కార్మికులకు తన సొంత డబ్బులు వెచ్చించి ప్రైవేటు యజమానిని ఒప్పించి స్థలం కొనుగోలు చేసి బీడీ కార్మికులకు పట్టాలు ఇప్పించిన సంగతి గుర్తు చేశారు.ప్రభుత్వ పథకం కింద ఇల్లు కట్టుకుంటే మంజూరు చేయిస్తానని ఆనాడే తమ నాయకుడు హామీ ఇచ్చిండని గుర్తు చేశారు.బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో 950 మంది బీడీ కార్మికులకు స్థలాలు కేటాయించి ప్రభుత్వం తరఫున ఐదు లక్షల రూపాయల రుణం మంజూరు చేసి ఇళ్లను నిర్మించిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు.బాన్సువాడ నియో జకవర్గం లోని చాలా గ్రామాలలో బీడీ కార్మికులకు ప్రత్యే కంగా గుర్తించి ఆదుకున్న ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డి ది అని తెలిపారు.ఆయన చేసిన పనులు మర్చిపోయి కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే కల్లిబొల్లి కబుర్లకు మోస పోవద్దని బీడీ కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయ లబ్ధి కొరకే కొంతమంది స్థానిక నాయకులు బీడీ కార్మికులకు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా బీడీ కార్మికుల కేటాయించిన స్థలంలో వారు ఇల్లు నిర్మించు కుంటామంటే మంజూరు చేయడానికి తమ నాయకుడు సిద్ధంగా ఉన్నాడని అన్నారు.అభివృద్ధికి మారుపేరైన తమ నాయకులకి పేరు పెట్టడం ఎవరి తరం కాదన్నారు.బీడీ కార్మికులు అర్థం చేసుకొని మోసపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సొసైటీ అధ్యక్షుడు ఏరువాల కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గురు వినయ్ కుమార్,బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్,ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింలు,బోర్లం సర్పంచ్ కమటాల సరళ శ్రీనివాస్ రెడ్డి, బారాస సీనియర్ నాయకులు దొడ్ల వెంకటరామిరెడ్డి,పిట్ల శ్రీధర్,తోపాటు స్థానిక కౌన్సిలర్లు గదుమల లింగమేశ్వర్, డోన్ కంటి వెంకట్,నార్ల నందకిషోర్ గుప్తా తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పోచారం కుటుంబం నుంచి తెలంగాణ తిరుమలకు విముక్తి కలిగించాలి

### మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ ఎండోమెంట్ కమిషనర్ అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేత

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని బీర్కూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో గల తెలంగాణ తిరుమల దేవాలయానికి అన్ని తామే అన్నట్టుగా పోచారం కుటుంబము వ్యవహరించడాన్ని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ తప్పు పడుతూ హైదరాబాదులోని ఎండోమెంట్ కమిషనర్ అనిల్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆ తెలంగాణ తిరుమల దేవాలయాన్ని తన సొంత ఆస్తిగా భావించి తామే ఆలయానికి ట్రస్టీలమని ప్రత్యేక జీవోను జారీ చేయించుకొని తమ సొంత ఆలయంగా భావిస్తూ ఆలయానికి తన కుటుంబ సభ్యులను శాశ్వత ట్రస్టులుగా నియమించుకోవడాన్ని, అందుకోసం గత ప్రభుత్వం జారీ చేసిన జీవోలను రద్దుచేసి వెంటనే ఆ దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖకు అప్పజెప్పాలని ప్రత్యేక అధికారిని లేదా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ని వెంటనే నియమించి ఆలయ పరిరక్షణకు, ఆలయ అభివృద్ధికి బాధ్యత వహించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా నిధులు, ఆలయ కార్యక్రమాలు జరిగేలాగా దేవాదాయ శాఖ పూర్తి బాధ్యతను తీసుకునేలా ప్రత్యేక జీవో రూపొందించి ధర్మకర్తలుగా ఉన్న పోచారం కుటుంబ సభ్యులను తొలగించాలని, దేవాలయాన్ని సమాజం ఆలయంగా అందుబాటులో ఉంచాలని ఎండోమెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ను హైదరాబాదులోని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. వెనువెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై కమిషనర్ స్పందిస్తూ విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్టు ఎండల లక్ష్మీనారాయణ తెలిపారు.

## నూతన గ్రామ పంచాయితీ భావనాన్ని ప్రారంభించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజక వర్గం నాగిరెడ్డిపేట్ మండలం ధర్మారెడ్డి గ్రామ పంచాయతి నూతన భవనాన్ని ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మదన్ మోహన్ రావు మాట్లాడుతూ నాగిరెడ్డిపేట్ మండలం మంచి వనరులు ఉన్న మండలమని, ఇక్కడ వ్యవసాయం అద్భుతంగా ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా ప్రజలకు కావలసిన ప్రతి సౌకర్యాన్ని మన ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. అలాగే ఇక్కడ ఉన్న పోచారం ప్రాజెక్ట్‌ను కూడా అభివృద్ధి చేసుకుందామన్నారు. ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ కి కావలసిన నిధులు తీసుకు వస్తామన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో 120 కోట్ల నిధులు తీసుకువచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ, ఎంపీపీ,సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ స్మారక జిల్లా స్థాయి చెస్ పోటీలు

### ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది గొంట్యాల రమేష్




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా తొలి కన్వీనర్ కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ స్మారక 33వ వర్ధంతి సందర్భంగా కోటగల్లి ఎన్ఆర్భవన్లో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెస్ పోటీలను నిర్వహించారు. ఈ చెస్ పోటీలను ప్రముఖ న్యాయవాది గొంట్యాల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ కిరణ్ కుమార్ స్వయాన క్రీడాకారుడని, అతని వర్ధంతి సందర్భంగా క్రమం తప్పకుండా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయాలనే తపనతో అమరవీరుల వర్ధంతిల సందర్భంగా ఇలాంటి క్రీడా పోటీలను ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ నిర్వహిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాల పట్ల బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం వల్ల చాలా మంది క్రీడాకారులు తమ ప్రతిభను గ్రామస్థాయికే పరిమితానికి అవుతున్నారు. కావున క్రీడాకారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో ఎక్కువ నిధులు కేటాయించి గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలని రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రీడల్లో గెలుపు పొందిన క్రీడాకారులకు కిరణ్ కుమార్ వర్ధంతి సభలో బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం, జిల్లా ఉపాధ్యక్షుడు వాసరి సాయినాథ్, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు దేశెట్టి సాయి రెడ్డి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారం రాజేశ్వర్, ఐ ఎఫ్ టి యు నాయకులు శివకుమార్, రాజు, జె పి,గంగాధర్, భారతి,జి. భూమయ్య,చెస్ కోచ్ పాప మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్యాల గోవర్ధన్

### నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్యాల గోవర్ధన్ నియమించారు. జిల్లా కాంగ్రెస్ భవన్లో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు ఎన్. రమేష్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు లక్ష్మణ చారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ మల్యాల గోవర్ధన్ నిజామాబాద్ జిల్లాలో కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలను నిర్వహించారని, కార్మికులను సంఘటితం చేసి అనేక యూనియన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని,అతని కృషిని గుర్తించి,ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్యాల గోవర్ధన్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఐఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతిగా ఉందని,జిల్లాలో ఉన్న కార్మికులను సంఘటితం చేసి ఐఎన్టియుసి ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు.

## గానుగబండ గ్రామంలో వార్డు మెంబర్ శాలువతో ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకుల



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో ఐదవ వార్డు మెంబర్ వీరబోయిన పద్మ లింగయ్య లను బుధవారం నాడు ఘనంగా సన్మానించిన ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు రుద్ర రాంచంద్రు సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా చివరి వరకు పోరాడి పార్టీ మారకుండా అధికార పార్టీ వాళ్లు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదుర్కొని చివరి వరకు కాంగ్రెస్ పార్టీని వీడకుండా ఉండడం మాకు చాలా గర్వకారణం అని అన్నారు. ఇలాంటివి ఇంకా ఎన్నెన్నో పెద్ద పదవులు రావాలని రాజకీయంలో అంచలంచలుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బోర జలంధర్ ఉపాధ్యక్షులు పంజాల వెంకన్న %అంబఊ% అధ్యక్షుడు వీరబోయిన అంజి గుండగాని సోమయ్య, యనగందుల వెంకటగిరి, తీగల శ్రీను, జక్కుల వెంకన్న, పోలేపాక అంజయ్య, మట్టపల్లి వెంకన్న, పోలేపాక పరశురాములు, జటంగి సుధాకర్, పాల్వాయి అంబేద్కర్ ఎనగందుల మధు పోలేపాక సుదర్శన్, జటంగి అనిల్, వీరబోయిన అవిలయ్య భూపతి వెంకటేష్ కట్ల కోదండరాములు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
01-02-2024



## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్



**టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**

నియోజకవర్గ వ్యాప్తంగా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పలు కార్యక్ర మాలలో పాల్గొన్నారు. ముందుగా నియోజకవర్గంలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆయన జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. సింగరేణి యాజమాన్యం 62 లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ ను నిర్మించిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జైపూర్ మండలం వేలాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ హయాంలో గ్రామాలకు పెద్దపీట వేస్తామని, 23 లక్షల ఈజీఎస్ నిధులతో గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామంలో పల్లె దవాఖానను ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వివేక్ వెంకటస్వామిని శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా సాగిన మున్సిపల్ సర్వ సభ్య సమావేశం



**టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్**

బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సర్వ సభ్య సమావేశం సజావుగా సాగింది. బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా శరత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 28 ఎజెండా అంశాలను ఆమోదించారు.15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 40లక్షల రూపాయలతో పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని నిశ్చయించారు.ఈ మున్సిపల్ కమీషనర్ ఖమర్ అహ్మద్, డీఈఈ శివానంద్, మున్సిపల్ కౌన్సిలర్లు ఉన్నారు.

## నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో ఏక కాల పరిష్కార పథకం( ఓటిఎస్) పొడిగింపు

### డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

సొసైటీ చైర్మన్లు,బ్యాంకులో లోన్లు తీసుకున్న రైతుల అభ్యర్థన మేరకు ప్రవేశ పెట్టిన ఏక కాల పరిష్కార పథకం (ఓటిఎస్) ఈనెల జనవరి 31వ తేదీతో ముగుస్తున్నందున, ఇంకను చాలా మంది ఋణగ్రహితలు ఏక కాల పరిష్కార పథకం (ఓ టి ఎస్) వినియోగించుకుని పాత ఋణాల నుండి విముక్తి పొందవలసి ఉన్నందున పాలకవర్గ సమావేశంలో ఏక కాల పరిష్కార పథకం (ఓ టి ఎస్) తేది 31 మార్చి 2024 వరకు పొడిగించాలని నిర్ణయించడమైనది.ఏక కాల పరిష్కార పథకం( ఓ టి ఎస్) వివరాలు.ఏక కాల పరిష్కార పథకం (ఓటిఎస్) ఫిబ్రవరి 1,2024 నుండి మార్చి 31,2024 వరకు అమలులో ఉంటుంది. తేది 31/03/23 నాటికి కాల పరిమితి ముగిసి బ్యాంకు ద్వారా బట్వాడా చేయబడి సొసైటీల ద్వారా తీసుకున్న ఋణాలపై అపరాధ వడ్డీ 100% మాఫీ,వాయిదా మీరిన వడ్డీ పైన 30% మాఫీ చేయబడును.తేది 31/03/2023 నాటికి కాల పరిమితి ముగిసి బ్యాంకు ద్వారా తీసుకున్న నాన్ ఫామ్ సెక్టర్, మార్టేజ్ ఎల్టి లోన్స్ , జాయింట్ లిబల్టి గ్రూప్స్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప ఋణాలపై వడ్డీ 32% మాఫీ చేయబడును. అర్హులైన ఋణ గ్రహీతలు అందరు ఏక కాల పరిష్కార పథకం (ఓ టి ఎస్) ను సద్వినియోగం చేసుకోని బ్యాంకు అభివృద్ధి కి సహకరించగలరు. ఖచ్చితమైన వివరాల కోసం సంబంధిత సొసైటీలను , బ్రాంచ్ మేనేజర్ లను సంప్రదించ గలరు అని ఉమ్మడి నిజాంబాద్ జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నామినేటెడ్ పోస్టుల భర్తీ

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీఎన్జీవో) మంచిర్యాల యూనిట్ కార్యవర్గంలో 8 నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశారు. బుధవారం పట్టణంలోని టీఎన్జీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి టీఎన్జీవో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ సంద అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై, నామినేట్ పదవులు పొందిన వారికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మంగళవారం జరిగిన మంచిర్యాల యూనిట్ టిఎన్జివో ఎన్నికల్లో గెలుపొందిన ఎం గోపాల్ ప్యానల్ మంగళవారం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి, నామినేట్ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. టిఎన్జీవో మంచిర్యాల యూనిట్ ఉపాధ్యక్షులు ఎన్ శ్రీనివాస్, పి పద్మ, కె సతీష్ రావు, జాయింట్ కార్యదర్శిగా డి విజయ, మజర్, సునీత రాణి, సంజీవ్ కుమార్, రాజేందర్, కార్యవర్గ సభ్యుడిగా ప్రణయ్ గౌడ్ లను నియమించడం జరిగిందన్నారు. వీరందరికీ టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జివో అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు,



మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, సభ్యులు సునీత, ప్రభు, కెజియా రాణి,యూసఫ్,రాంకుమార్, తిరుపతి, సతీష్, వెంకటేష్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జిజ్ఞాస సైన్స్ ఫెయిర్ లో ప్రతిభ చూపిన విద్యార్థులు



**టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జనవరి 29, 30 తేదీలలో నిజామాబాద్ లోని సదుల జనార్ధన్ గార్డెన్ లో జరిగిన అగస్త్య ఫౌండేషన్ జిజ్ఞాస రాష్ట్రస్థాయి సైన్స్ సమ్మేళనంలో "ఏ స్టూడెంట్ ప్రాబ్లమ్ సాల్వింగ్ ఇనవేటివ్ ప్రోగ్రాం" అనే అంశంలో దేవునిపల్లి పాఠశాల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించి ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాకిషన్ తెలిపారు. వీరికి గైడ్ టీచర్లుగా మాధురి, శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంజీవ్, సహేందర్, సాయిలు, సాదిక్, సునీత, సుష్మ, భవాని, నవీన్ కుమార్, జంగం శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సదాశివనగర్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన బి.సంతోష్ కుమార్




**టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివ నగర్ కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బి సంతోష్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి ఎస్సై 2 గా ఉన్న సంతోష్ కుమార్ ను సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నియమించారు. సదాశివ నగర్ సిఐగా ఉన్న ఎస్ రామన్ ఐజి కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని కోరారు. సదాశివ నగర్ సిఐగా సంతోష్ కుమార్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ కోసం పాటుపడతానన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారి సమాచారం పోలీసులకు అందజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది సీఐ సంతోష్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంచాయతీ కార్యవర్గ సభ్యులను సన్మానించిన గ్రామ నాయకులు



**టైమ్స్ ఆప్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ గ్రామీణ మండలం బుడిమి గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఐదు సంవత్సరాలు (2019- 24) పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం గ్రామ సర్పంచ్, వార్డ్ సభ్యులను, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఐదు సంవత్సరాల కాలంలో గ్రామానికి చేసిన అభివృద్ధి, సేవా కార్యక్రమాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ నాందేవ్, ఉప సర్పంచ్ నబి, వార్డు సభ్యులు గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం, మట్టి తోడితే కేసులు పెడతాం..

### బిచ్కుంద ఎమ్మార్వో



**టైమ్స్ ఆఫ్ వార్త- బిచ్కుంద**

టైమ్స్ ఆఫ్ వార్త లో వచ్చిన బిచ్కుందలో అక్రమంగా మొరం దందా ...అనే వార్తకు ఎట్టాకేలకు అధికారులు స్పందించారు. బిచ్కుంద మండలంలో మొరంకు కానీ ,మట్టి తోడడానికి కానీ అనుమతులు ఇవ్వడం జరగలేదని బిచ్కుంద ఎంఆర్ఓ సురేష్ తెలిపారు. ఈరోజు క్షేత్ర పర్యటన చేసి కుప్పలు వేసిన స్థలంలో యజమానులకి హెచ్చరికలు జారీ చేశారు. అనుమతి లేనిది మొరం, మట్టి తోడరాదని అలా తోడినట్టయితే కేసులు చేస్తామని ఆయన హెచ్చరించారు .ఆయన మాట్లాడుతూ మద్నూర్ మండలంలో మొరం తవ్వి బిచ్కుంద మండలానికి తరలిస్తున్నారని తెలపడం కోసమేరుపు. అక్రమ మొరం దందాపై అధికారులు స్పందించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అక్రమ మొరం కుప్పలువేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి రబ్బీ పోటీలకు శాంతినికేతన్ విద్యార్థులు ఎంపిక



**టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జరగబోవు రగ్బీ పోటీలకు కామారెడ్డి జిల్లా చిన్నమల్లారెడ్డి గ్రామా పరి ధిలోని శాంతినికేతన్ విద్యాలయ పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు రిషిక,దివ్య, అభి లా ష్,రిషిత్ గౌడ్లు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్య న్,ఉపాధ్యాయులు శ్రీధర్ పటేల్,స్వామి, వ్యాయమ ఉపాధ్యాయులు రాజు, శివాజీ, లు అభినందించారు.

## బిఎస్ఎన్ఎల్ టవర్ బ్యాటరీలు ఎత్తుకెళ్లిన దుండగులు

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగింది. మంగళవారం సాయంత్రం నెట్వర్క్ డౌన్ కావడంతో వెళ్లి చూడగా 24 బ్యాటరీలు కనిపించకుండా పోయాయి. బ్యాటరీల విలువ సుమారు మూడు లక్షల వరకు ఉంటుందని బిఎస్ఎన్ఎల్ అధికారులు తెలిపారు. బిఎస్ఎన్ఎల్ అధికారులు బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066




జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
01-02-2024
9


## మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు ఘనంగా సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

విజయవంతంగా ఐదు సంవత్సరాలు సర్పంచ్ పదవిని పూర్తి చేసిన సందర్భంగా తుంగతుర్తి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లను బుధవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సన్మానించడం జరిగింది. ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, ఎంపీడీవో భీమ్ సింగ్, మాట్లాడుతూ ప్రజాసేవలో అహర్నిశలుచేసి కష్టపడుతూ గ్రామ ప్రజలను, గ్రామాన్ని, అభివృద్ధి చేసిన సర్పంచులకు సన్మాన చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే పదవి ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై ప్రజాసేవలో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, తాటికొండ సీతయ్య దొంగరి గోవర్ధన్ టైపిస్టు దశరథ పంచాయితీ కార్యదర్శులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకై కృషి చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

సింగరేణి ఉద్యోగులందరూ సమిష్టిగా,ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్,బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం కేహెచ్ఎన్ గుప్తా లు సూచించారు. ఏరియా కు సంబంధించిన అన్ని గనుల,విభాగాల సేఫ్టీ రివ్యూ సమావేశాన్ని బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎలక్ట్రికల్ విభాగం,గనులకు సంబంధించి తీసుకోవాల్సిన రక్షణ చర్యల పై సమావేశంలో చర్చించి,పలు సలహాలు,సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్,అన్ని గనుల రక్షణ అధికారులు,అన్ని గనుల,విభాగాల ఇంజనీర్లు పాల్గొన్నారు.

## జిఎం ను సన్మానించిన సిఎంఓఏఐ నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

ఇటీవల జరిగిన సిఎంఓఏఐ ఎన్నికలను ఏరియాలో సజావుగా నిర్వహించినందుకు బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఏరియా సిఎంఓఏఐ నాయకులు జిఎం ఏ మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ ఏరియా నూతన అధ్యక్షుడు రమేష్ (కేకే ఓసిపి), ఉపాధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వర్లు (ఆర్కేపి ఓసిపి మేనేజర్),ఏరియా కార్యదర్శి పైడీశ్వర్ (ఏరియా స్టోర్స్ ఎస్ఈ),జాయింట్ కార్యదర్శులు నాగవర్ధన్ (డిప్యూటీ అండర్ మేనేజర్), నరేష్ (ఈ అండ్ ఎం డివైఎస్ఈ) రవి (ఐటీ ప్రోగ్రామర్),కోశాధికారి సంధ్యారాణి (ఎఫ్ అండ్ ఏ),జాయింట్ కోశాధికారి సంతోష్ (సీనియర్ అండర్ మేనేజర్),సభ్యులు మైత్రేయ బంధు (డివైపిఎం) తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరంలో కంటింజెంట్ లీడర్ డా.జహీదాబేగం




టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20 వ తేదీ వరకు 12 రాష్ట్రాలు పాల్గొని ఎమ్.ఎల్.ఆర్.ఐ.టి లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో తెలంగాణ రాష్ట్ర కంటింజెంట్ ప్రతినిధి డాక్టర్ జహీదా బేగం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న ఎనిమిది యూనివర్సిటీల జేఎన్టీయూ, ప్రొఫెసర్ జయశంకర్,తెలంగాణ విశ్వవిద్యాలయం,కాకతీయ విశ్వవిద్యాలయం, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం,అనురాగ్ విశ్వవిద్యాలయం, ఉస్మానియా యూనివర్సిటీ, గీతం యూనివర్సిటీ ల నుండి సుమారు 50 మంది వాలంటీర్ల బృందానికి ప్రతినిధిగా వ్యవహరించిన డాక్టర్ జహీదాబేగం రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలుగా,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారినిగా,వాలంటీర్స్ ఉస్మానియా యూనివర్సిటీ జట్టు ఆల్రౌండ్ ప్రదర్శన లో ప్రతిభ కనబరిచారు,వారిలో క్లాసికల్ గానం, సంకర్షిణి జానపద నృత్యం, రాకేష్ మరియు శిరీష బృంద గానం,అశ్విన్ మరియు మేఘన అంతర్ రాష్ట్ర నృత్యం లో హర్ష నితిన్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఉస్మానియా విశ్వవిద్యాలయాల కీర్తి ప్రతిష్టలను వివిధ అంశాల్లో ప్రపంచం నలువైపులా చాటి చెప్పడంలో ఉస్మానియా వాలంటీర్లు ముందు వరుసలో ఉన్నారని ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సవీన్ సౌదా, విసి ప్రో.రవీందర్,సబ్ రిజిస్ట్రార్ ప్రో. లక్ష్మీనారాయణ, హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే.జోష్ణ ప్రభ లు వారికి అభినందనలు తెలియజేశారు.

## అణగారిన ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన ప్రజా గాయకుడు గద్దర్




టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

దళితుల, అణగారిన ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన కవి, ప్రజా గాయకుడు గద్దర్ అని టాలెంట్ నృత్య అకాడమీ నృత్య దర్శకుడు సునార్కర్ రాంబాబు తెలిపారు. గద్దర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం టాలెంట్ నిత్య అకాడమీ ఆధ్వర్యంలో పలువురు కళాకారులు, నాయకులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాల, కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. అనేక సంవత్సరాలుగా అణగారిన వర్గాల, దళిత, రైతులు హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన పాటతో సమాజాన్ని మేలుకొలుపుతూ అణిచివేత గుర్తైనపహ బలహీన వర్గాలకు అండగా పాట రూపంలో నిలబడ్డారని, పాటతో అగ్రవర్ణాల అధిపత్యాన్ని ప్రశ్నించడంతోపాటు వారి ఆగడాలను జనంలోకి మరింత బలంగా తీసుకువెళ్లారని తెలిపారు. తన మాటనే పాటగా మలిచి, ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప కళాకారుడు గద్దర్ అని కొనియాడారు. తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమాన్ని ఉరకలెత్తించడంతోపాటు తన పాటలతో ఎంతోమందిలో ఉత్తేజం కలిగిస్తూ, ఉద్యమానికి ఊపిరి పోశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కళాకారులు మూడారపు శేఖర్, గుడికందుల రమేష్, మద్ది వేణుగోపాల్ గౌడ్, ఇప్ప వెంకటేష్, కొండిల్ల శ్రీనివాస్, రవిరాజా, ముడారపు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామ సర్పంచిని ఘనంగా సన్మానం చేసిన గ్రామ ప్రజలు

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి మండల పరిధిలోని ఘనమండ గ్రామంలో గ్రామ సర్పంచుల పదవీకాలం ముగిస్తున్న సందర్భంగా ఈరోజు ఉదయం గ్రామపంచాయతీ వద్ద గానమాండ గ్రామానికి చెందిన ప్రజలు వార్డు సభ్యులు సర్పంచ్ నల్లు. రామచంద్రారెడ్డిని ఘనంగా సన్మానించారు గ్రామంలోని ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందిస్తూ గత ఐదు సంవత్సరాల నుండి ప్రతి వీధిలో మురికి కాలువ లేకుండా ప్రతి మురికి కాలువలో బ్లీచింగ్ పౌడర్ ఐదో క్లోరైడ్ ద్రావణంతో పిచికారి చేస్తూ దోమల బెడద రాకుండా త్రాగునీటి సమస్య లేకుండా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మాజీ ఎమ్మెల్యేగాదరి కిషోర్ ఆశీస్సులతో గ్రామంలో వైకుంఠధామం హరితహారం మొక్కలు సెరిగేషన్ షెడ్డు తడి చెత్త పొడి చెత్త వేలు చేయడానికి పల్లె ప్రకృతి వనం లో దేవుని విగ్రహాలను కూడా వైకుంఠధామం లో ఏర్పాటు చేశారు. అదేవిధంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. గ్రామంలోని వార్డు సభ్యులు ఐకమత్యంతో గ్రామాన్ని అని రంగంలో అభివృద్ధి చేశామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పలువురు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అడ్వకేట్ సొసైటీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



### అడ్వకేట్ డైరెక్టర్ సొసైటీ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ మణికొండ ప్రవీణ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహాయక సహకార సంఘం సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి నెల 24, 25న హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో న్యాయవాదులకు బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీబాల్, చెస్, క్యారమ్స్, క్రికెట్ (మహిళలకు), టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్ 100 మీటర్ల పరుగు పందెం తదితర విభాగాలలో పోటీలు నిర్వహించాలని బుదవారం అడ్వకేట్ డైరెక్టర్ సొసైటీ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ మణికొండ ప్రవీణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించారు. అడ్వకేట్ సొసైటీ బ్రాంచ్ కల అన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షులకు ఈ విషయమై సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడ్వకేట్ సొసైటీ అధ్యక్షులు ఆలుగడ్డల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఆకుల మాణిక్ ప్రభు, కార్యదర్శి పోలిశెట్టి రవి, సభ్యులు కొండూరు వినోద్ కుమార్ అనిల్ నలసికర్ తదితరులు పాల్గొన్నారు..

## ఎంజీఎం హాస్పిటల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వలుపదాసు చంద్ర శేఖర్‌కు ఎంజీఎం హాస్పిటల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ మాట్లాడుతూ ఎంజీఎంలో పనిచేస్తున్న ఉద్యోగుల పెండింగ్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఎంజీఎం హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, సిటీ యూనిట్ కోశాధికారి శ్రీనివాస్, ఎంజీఎం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, రవీందర్, జిల్లా నాయకులు నాగేశ్వరరావు, వంగ రవీందర్, అశోక్, శంకేసిరాజేష్, గణేష్,, నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు ప్రమీలావతి, కార్యదర్శి తిరుమల దేవి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.


## అర్వపల్లి (జాజిరెడ్డిగూడెం) మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

జాజిరెడ్డిగూడెం మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అమరేంద్రనాథ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియచేసిన జాజిరెడ్డిగూడెం మండలం పిఎసిఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ గారు ,ఈ కార్యక్రమం లో సర్పంచ్ గంగదారి వెంకటమ్మ వెంకటయ్య, ఎంపీటీసీ బిక్కు నాయక్, గంగదారి శ్రీనివాస్, బచ్చటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సర్పంచులకు ఘనంగా సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

మండల పరిధిలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ఐదు సంవత్సరాలు పదవి కాలాన్ని పూర్తి చేసుకున్నందున వారికి మండల ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్,ఎంపీడీవో ఉమేష్ లు శాలువాల కప్పి ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సందీప్ కుమార్, సూపరిండెంట్ వెంకటేశ్వర్, జూనియర్ అసిస్టెంట్ నవీన్, పర్సయపల్లి ఎంపీటీసీ రాచకొండ గీత సురేష్,మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ గెలుపులో కీలకంగా వ్యవహరించిన సోషల్ మీడియా

### తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టం నవీన్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తెలంగాణ కాంగ్రెస్ గెలుపు లో సోషల్ మీడియా విభాగం కీలకంగా వ్యవహరించిది అని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేసే లక్ష్యంగా కాంగ్రెస్ సోషల్ మీడియా పనితీరు ఉండాలని అన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారెంటీలను పథకాలను విస్తృతంగా గ్రామాల్లోకి సోషల్ మీడియా ద్వారా తీసుకువెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన గ్రామ కోఆర్డినేటర్లతో సోషల్ మీడియా బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎలక్షన్ లో గెలుపుకు మరింత బలంగా సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తెలియజేయాలని ఉన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ భార్గవ్, తెలంగాణ స్టేట్ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు, తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా



కోఆర్డినేటర్ రామడుగు నవీన్, తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ దొంగరి గోవర్ధన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, పెద్ద బోయిన అజయ్, అక్కినపల్లి నరేష్, ఎండి అబ్దుల్, ఉప్పుల రాంబాబు, ఎస్కే హుస్సేన్,అక్కినపల్లి రాములు, సిద్ధిక్, 9 మండలాల కోఆర్డినేటర్లు, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-02-24)fffg_times of varha main (13-2).qxd 2/1/2024 5:00 AM Page 10



# అన్ని ప్రభుత్వ పాఠశాలలో వెంటనే స్కావెంజర్లను ఏర్పాటు చేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ గవర్నమెంట్ విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల గురించి దృష్టి సారించాలని శంకరపల్లి మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావులపల్లి కలాన్ గెజిటెడ్ హెడ్మాస్టర్ జయసింహా రెడ్డి సార్ పేర్కొన్నారు, 2024 టిఆర్టిఎఫ్ క్యాలెండర్ ను జయసింహా రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం ఆవిష్కరణ చేయడం జరిగింది ఈరోజు శంకరపల్లి మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలలు రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ టిఆర్టిఎఫ్ ప్రధాన కార్యదర్శి జామ కుశాల్ ఆధ్వర్యంలో క్యాలెండర్లు డైరీలను ఉపాధ్యాయులకు అందించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావులపల్లి కలాన్ ప్రధానోపాధ్యాయులు జయ సింహా రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు పాఠశాలలో నెలకొన్నటువంటి సమస్యల మీద మాట్లాడం జరిగింది.

ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో మరుగు దొడ్ల నిర్వహణ సరిగా లేదు స్కావెంజర్ లేక మరుగుదొడ్లన్నీ దుర్గంధంతో ఉన్నాయి, పాఠశాలలో చదివే బాల బాలికలకు అనేకమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది కాబట్టి ప్రభుత్వం సత్వరమే స్కావెంజర్లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. టిర్టిఎఫ్ ప్రధాన కార్యదర్శి జామ కుశాల్ మాట్లాడుతూ విద్యారంగ ఉపాధ్యాయుల యొక్క సమస్యలు గురించి మాట్లాడారు. ప్రధానంగా 317 ద్వారా స్థానికత కోల్పోయి ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు అదేవిధంగా సిపిఎస్ విధానాన్ని తొలగించి ఓపేసిన పునరుద్ధరించాలని చెప్పి పేర్కొన్నారు. జామ కుశాల్ ఆధ్వర్యంలో శంకర్పల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావులపల్లి కలాన్ శంకరపల్లి బాయ్స్ శంకర్పల్లి గర్ల్స్ ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల పర్వేద, కొత్తపల్లి, టంగటూర్, మహారాజ్పేట్, మోకిలా, కొండకల్ గోపులారం ఉన్నత పాఠశాల జన్వాడ మొదలైన స్కూళ్లకు వెళ్లి క్యాలెండర్లు ఉపాధ్యాయులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా టిఆర్టిఎఫ్ అధ్యక్షులు సయ్యద్ అఫ్జల్ , వికారాబాద్ జిల్లా టిఆర్టిఎఫ్ ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం**

జాజిరెడ్డిగూడెం మండలం కేంద్రంలో బహుజన కళావేదిక ఆధ్వర్యంలో గద్దర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపియుఎస్ఐ (ఆర్ ఎం) రాష్ట్ర అధికార ప్రతినిధి చామకూరి నర్సయ్య, సీనియర్ కళాకారుడు ఎం సి పి ఐ యు జిల్లా నాయకులు ఈదురు వీర పాపయ్య, సామాజిక అధ్యయన వేదిక దడిపల్లి వెంకట్ మాట్లాడుతూ దళిత బహుజనులపై జరుగుతున్నటువంటి అన్యాయాలను ప్రశ్నిస్తూ తన ఆటపాటల ద్వారా తన సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ స్వరాష్ట్రం ఏర్పాటు చేసుకునే అంతవరకు తన గుండెల్లో బుల్లెట్టు ఉన్నప్పటికీ కూడా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసినటువంటి వ్యక్తి కామ్రేడ్ గద్దర్, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి వ్యవస్థాపక కార్యదర్శి కామ్రేడ్ మారోజు వీరన్న యొక్క విగ్రహాలను ట్యాంక్ బండ్ పై నిర్మించి మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలన్నారు.అనంతరం కామ్రేడ్ మారోజు వీరన్న గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నోముల వంశీ యాదవ్,బింగి శ్రీకాంత్,మామిడి సురేష్, శ్రీధర్, సూరిబాబు, వెంకన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రా రెడ్డి నగర్ లో పేకాట స్థావరం పై పోలీసుల మెరుపు దాడి



### 9 మందిపై కేసు నమోదు

**టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:**

పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసిన ఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డినగర్ లో ఓ రేకుల ఇంటిలో 9 మంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన పోలీసులు స్థావరంపై దాడి చేసి వారి వద్ద రూ. 88,100.. 9 సెల్ ఫోన్లు, 104 పేకాట కార్డ్ లు స్వాధీనపరుచుకున్నారు. ఈ మేరకు పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## 'గంజాయి మత్తు పదార్థాల'పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయండి!

**ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి, అంకితభావంతో విధులు నిర్వహించండి..**

**సూపర్ పోలీస్ స్టేషన్ ఎంపిక కోసం పోలీస్ అధికారులు సిబ్బంది సమిష్టిగా కృషిచేసి ఎంపికయ్యే విధంగా విధులు నిర్వహించాలి..**

**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపిఎస్**



**టైమ్స్ ఆఫ్ వార్త - సిద్దిపేట జిల్లా ప్రతినిధి**



సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్, ఉమెన్ పోలీస్ స్టేషన్, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్, పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్ ను బుధవారం రోజున పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అను రాధ, ఐపిఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఐపిఎస్, మాట్లాడుతూ... ప్రతి కేసులో పార దర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచిం చారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలి పారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమ యంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిది ద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. జరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలు ఎవ్వరూ సైబర్‌నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రధాన చౌరస్తాలలో ట్రాఫిక్ ఎలాంటి అంత రాయం లేకుండా ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహించాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాల గురించి స్కూళ్లు కాలేజీలు బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పట్టణంలో పనిచేయని సీసీ కెమెరాలు గురించి సం బంధిత వ్యాపారులు ప్రజాప్రతినిధుల తో కలసి నేను సైతం ద్వారా రిపేర్ చేయించాలి. కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి వ్యాపారస్తులకు ప్రజలకు పట్టణవా సులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఫిబ్రవరి 15 తేదీ వరకు వాహనాలపై పెండింగ్ ఉన్న చాలాన్లపై ప్రభుత్వం రహితీ పొడగించినందున పెండింగ్ ఉన్న వాహన దారులను గుర్తించి వారికి అవగాహన కల్పించి డబ్బులు కట్టించాలని సూచించారు. విధినిర్వహణలో పోటీపడి విధులు నిర్వహించే వారికి ప్రతి నెల రివార్డులు అవార్డులు అందజేయ ౖడం జరుగుతుందన్నారు.రాష్ట్ర కేంద్రస్థాయిలో బెస్ట్ పోలీస్ స్టేషన్ ఎంపిక గురించి పోలీస్ అధికారులు సిబ్బంది సమిష్టిగా కృషిచేసి ఎంపికయ్యే విధంగా విధులు నిర్వహిం చాలని సూచిం చారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పట్టణంలో ఎలాంటి చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రి పెట్రోలిం గ్ సమయంలో లాడ్జిలు, బస్టాండ్లు, అనుమానాస్పద స్థలాలను తరచుగా తనిఖీ చేయాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ వారికి కేటాయించిన వార్డులలో రెండు మూడు రోజులకు ఒకసారి సందర్శించి వార్డ్ లో ఉన్న సమస్యలు గురించి తెలుసుకోవాలని మరియు ఆ ప్రాంతాల్లో నివసించే కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ..మహిళల సంబంధించిన ఫిర్యాదులపై త్వరగా స్పందించి ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.పోలీస్ సబ్సిడరీ క్యాంటీన్‌ను పోలీస్ అధికారులు సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బయట మార్కెట్ కంటే సబ్సిడరీ కాంటీన్ లో రేటు తక్కువగా ఉంటున్నందున ఇక్కడే నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, ఎస్ఐలు నర్సింగ్ రావు, రంజిత్ రెడ్డి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించనున్న**

## ప్రొఫెసర్ కోదండరాం

**టీజేఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్**

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరాం చురుకైన పాత్ర పోషించడంతోనే రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా టీజేఎస్ పార్టీ అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్, యువజన జిల్లా పార్టీ అధ్యక్షులు మండల కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం యాదాద్రి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ కోదాడ కోదండరాం, అమీర్ అలీ ఖాన్‌లను ఎంఎల్‌సిలుగా ఎంపిక చేసిందని వారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం ప్రక్రియపై రాష్ట్ర హైకోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు ఇవ్వటంతో తాత్కాలికంగా వారు ప్రమాణస్వీకారం చేయలేకపోయారని, ఉన్నత న్యాయస్థానంలో తెలంగాణ ప్రభుత్వానికి, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రతిపాదించ బడిన ప్రొఫెసర్ కోదాడ రామ్ లకు న్యాయం జరగబోనున్నదని వారు ఆశాభావం వ్యక్తపరిచారు. ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి చవిచూసినా అనంతరం వారిలో ఇంకా అధికారదాహం కనిపిస్తుందని వారు అరోపించారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావులు వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ఇంకా వారు వారిలో ఉన్న అహంకార ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తున్నారని వారన్నారు. పరిస్థితులు కనుగుణంగా వారిలో మార్పు రాకుంటే టీజేఎస్ పార్టీ మండల స్థాయి నుండి నిరసన కార్యక్రమాలను చేపట్టబోనున్నదని వారు హెచ్చరించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు కలిగి ఉన్న ఆస్తులు ఎన్ని ప్రస్తుతం వారు కలిగిఉన్న ఆస్తులపై శ్వేత పత్రం విడుదల చేయకపోతే టీజేఎస్ పార్టీ మళ్లీ ఉద్యమం చేపట్టబోనున్నదని హెచ్చరించారు. అంతేగాక టీజేఎస్ పార్టీ కెసిఆర్ కుటుంబ సభ్యులు,వారు కలిగి ఉన్న ఆస్తులపై గ్రామ గ్రామాన సమగ్రచర్చ చేపట్టబోనున్నామని వారు వివరించారు. టీజేఎస్ కు ప్రజాస్వామ్యం పై నమ్మకం ఉందని, సుదీర్ఘ కాలంగా జరిగిన తెలంగాణ సాధన ఉద్యమంలో పాల్గొన్న వారిపై నామోదైన కేసులను ఎత్తివేయాలని ఎన్నోసార్లు టిజేఎస్ ఉద్యమాన్ని చేపట్టిందని, కానీ కెసిఆర్ ప్రభుత్వం అహంకార ధోరణితో వ్యవహరించడంతో నేటికీ తాము కేసులు ఎదుర్కొంటున్నామని వారు వాపోయారు. జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్, బిజెపి పార్టీలు దొందు దొందేనని వారు విమర్శించారు. ఎటువంటి రాజకీయ ఎత్తుగడలు వేసిన కాంగ్రెస్, టీజేఎస్ పార్టీలు కలిసి మెజార్టీ స్థానాలను గెలుచుకోనున్నామని దేశపతి శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో టిజే ఎస్ నాయకులు గంగసాయి శ్రీనివాస్ రెడ్డి, మారిపల్లి పాండు, రాయిపాల గణేష్, జిట్టా సిద్దులు ఇతర మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫెయిల్

**ముందున్న వాహనాలను ఢీకొన్న బస్సు**

**హైదరాబాద్:** హయత్‌నగర్ పరిధి భాగ్యలత అయాన్ డిజిటల్ సెంటర్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్ డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో దానికి ముందున్న 2 ఆటోలు, 6 బైక్‌లు, 2 కార్లను బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ ఆటోలోని మహిళకు తల పగిలి తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరికి తీవ్ర గాయాలవగా వారిని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. కాగా బస్సు బ్రేక్ ఫెయిలైందని డ్రైవర్ అరిచాడని స్థానికులు తెలిపారు.

# నేర ప్రవృత్తిని వీడితే రౌడీషీట్ తొలగిస్తాం..

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా హద్దుమీరితే కఠినంగా వ్యవహరిస్తాం..**

**రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరి కదలికలపై ప్రత్యేక నిఘా.. బృందాలు..**

**మార్పు లేకుంటే ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ నమోదు..**

**నేరప్రవృత్తిని మార్చుకోవడానికి కౌన్సిలింగ్ మంచి అవకాశం**

**ఏలాంటి నేరాలు నమోదు కాకుండా సత్ప్రవర్తనతో ఉన్న పాత నేరాస్థుల రౌడీషీట్ తొలగింపు**

**రౌడీషీటర్ల కౌన్సిలింగ్ లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్..**



**టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా హద్దుమీరి ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లలో మార్పు కోసం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ కమిషనర్ కౌన్సిలింగ్ ఇచ్చి, ఒక్కొక్కరి నుంచి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వారు ఎక్కడెక్కడ నివాసం ఉంటున్నారు.. ఏం పని చేసి జీవిస్తున్నారో ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గతంలో నేరాలకు పాల్పడిన పాత నేరస్తులు, రౌడీషీటర్లు, నేర స్వభావం గలవారు తమ నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, కాదని ఎవరైనా యధావిధిగా నేరాలకు పాల్పడుతున్నట్లు తేలితే ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడీ) యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జాలకు పాల్పడే రౌడీషీటర్లు, రియల్టర్లపై పోలీసులు దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లాలో జరిగే నేరాల్లో ఎక్కువగా రౌడీ షీటర్లే నిందితులుగా ఉంటున్నారని, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకుని దాడులకు దిగుతూ పోలీస్ రికార్డుల్లోకి ఎక్కుతున్న నేపథ్యంలో వారిపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయడంలో భాగంగా ముందుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. గత కొంత కాలంగా తమ వైఖరిని మార్చుకుని ఏలాంటి నేరాలు పాల్పడకుండా, పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు కాకుండా సత్ప్రవర్తనతో వున్న పాత నేరాస్థులను ఒక్కొక్కరి కేసు డైరీని పరిశీలించి వారిపై ఉన్న రౌడీషీట్ ను తొలగించారు. నేరాలు పునరావృతం పరిణామాలు ఉంటాయని, తిరిగి రౌడీ షిట్ తెరుస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా రౌడీషీటర్లు, నేరస్తులు ఇబ్బంది పెడుతుంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా పబ్లిక్‌గా న్యూసెన్స్ చేసే అకతాయిల పట్ల కఠినంగా ఉండాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్ GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 01-02-2024


# నగర ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి

**మూడు కమిషనరేట్ల పరిధిలో కార్యాచరణ**

**ట్రాఫిక్ చిక్కులు వీడేలా చర్యలు**

**ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**



హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



ఫోకస్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచిస్తూ సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీస్ అధికారులు, మున్సిపల్ జోనల్ కమిషనర్లు సమన్వయంతో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలన్నారు. నెలకోసారి సమావేశమై ట్రాఫిక్ ఇబ్బందులు, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి బుధవారం సూచించారు. దరాబాద్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గ్రేటర్ సిటీ లో ట్రాఫిక్ నియంత్రణ, నిర్వహణపై సమగ్ర ప్రణాళికను రూపొందించాలని రేవంత్ ఆదేశించారు. కన్సలెన్సీలకు బాధ్యతలు అప్పగించి ప్రత్యేకంగా అధ్యయనం చేయించాలని చెప్పారు. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించేందుకు వెంటనే తగినంత మంది హోంగార్డుల నియామకాలు చేపట్టాలని... మూడు నెలల్లోగా ఈ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డులను వెంటనే ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ విధులకు వారి సేవలను వాడుకోవాలని రేవంత్ కీలక సూచనలు చేశారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో (పీక్ అవర్స్‌లో) లా అండ్ ఆర్డర్ విధులు నిర్వర్తించే పోలీసులను గ్రేటర్ సిటీ ట్రాఫిక్ నియంత్రణ విధులకు వినియోగించుకోవాలన్నారు. జీహెచ్ఎంసీలో ఇప్పుడున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల స్థాయిని అప్ గ్రేడ్ చేయాలని.. సరిపడే సంఖ్యలో సిబ్బంది ఉండేలా స్టేషన్లను పునర్ వ్యవస్థీకరించాలని రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిటీలో రహదారులు, జంక్షన్ల విస్తరణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లలో ఎల్బీ నగర్ జంక్షన్ తరహాలో సబ్ వే, అండర్ పాస్, సర్ఫేస్ వే నిర్మాణాలు చేపట్టే అవకాశాలను సైతం పరిశీలించాలని రేవంత్ సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో అన్ని జంక్షన్లు, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కేవలం ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ మీద ఆధారపడుతున్నాం. ట్రాఫిక్ సిబ్బంది అక్కడ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సిటీలో పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు మల్టీ లెవల్ కార్ పార్కింగ్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. అందుకు అవసరమైన ప్రత్యేక పార్కింగ్ పాలసీని రూపొందించాలని అధికారులకు రేవంత్ కీలక సూచనలు చేశారు.

## ఫణిగిరి కొండపైకి బీటీ రోడ్డు వేయించాలి

టైమ్స్ ఆఫ్ వార్త – నాగారం



ప్రపంచ భౌద్ధ క్షేత్రం ఫణిగిరి కొండపై వరకురోడ్డు రహదారి నిర్మాణం భౌద్ధ క్షేత్రం వరకు బీటీరోడ్ లను యేర్పాటు చేయడానికి కృషి చేయాగలరని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పులిగిల్ల వీరమల్లు యాదవ్ సెక్రటేరియట్ లో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసారు. ఈసందర్భంగా మంత్రి కి భౌద్ధ క్షేత్రం గురించి వివరిస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఫణిగిరి లో భౌద్ధ క్షేత్రంని అభివృద్ధి చేస్తామని వసతులు, రోడ్డు నిర్మాణం చేస్తామని చెప్పినారని విస్మరించి టూరిస్ట్ లకు కనీసం ఒక టాయిలెట్ కూడ కట్టలేదని రోడ్డు అడ్వాన్నంగా ఉన్నదని తెలిపారు ప్రపంచాన్ని మెప్పించే అద్భుత శిల్పాలు ఫనిగిరిలో బయటపడ్డాయని ప్రపంచ దేశాలలో ఉన్న టూరిస్ట్ లు రావడనికి సిద్ధంగా ఉన్నారని సరైన ట్రాన్స్ పోర్ట్ రోడ్డు సౌకర్యం లేక పర్యాటకులు రావడం లేదని ఈ రోడ్డు సౌకర్యం కల్పించి టూరిస్ట్ ల కోసం భవనాలు నిర్మించాలని, విజ్ఞప్తి చేశారు. ప్రపంచ స్థాయి మ్యూజియం ఏర్పాటు కోసం భవన నిర్మాణం చేపట్టాలని కోరారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన స్టేట్ టీం..



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ప్రతీ అంగన్వాడీల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలని బరువు తక్కువగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఐసీడిఎస్ స్టేట్ కోఆర్డినేటర్స్ ఉమేష్, ప్రతాప్ లు సూచించారు. బుధవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం–4ను వారు సందర్శించారు. ఈసందర్భంగా చిన్నారుల తల్లులతో సమావేశం నిర్వహించి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు సరైన ఆహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే బరువు తక్కువగా ఉన్న చిన్నారుల పట్ల తల్లిదండ్రులతో పాటు అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చి వయస్సుకు తగ్గ బరువు ఎత్తు ఉండేలా చూడాలని కోరారు. అలాగే కేంద్రంలోని గర్భిణీలు, చిన్నారులు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. రికార్డులను పరిశీలించి వీలైనంత వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం బోధన్ పట్టణంలోని మూడు అంగన్వాడీ కేంద్రాలను పరిశిలించి తనిఖీ చేశారు. వారి వెంట అంగన్వాడీ సూపర్వైజర్ విజయరాణి, సిడిపిఓ జానకమ్మ, పోషణ అధికారి రాంబాబు, అంగన్వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

## నంది స్థానంలో గద్దర్ అవార్డులు

(మొదటి పేజీ తరువాయి)..

లేదా క్రిమినల్‌ను ఎదుర్కోవటం సులువు కానీ.. క్రిమినల్ పొలిటీషియన్‌ను ఎదిరించి నిలవటం కష్టమని ఆయన చెప్పేవారన్నారు. నిక్కర్ పార్టీనీ, లిక్కర్ పార్టీనీ ఓడిస్తేనే సమ సమాజం అని గద్దర్ అనేవారని, లిక్కర్ పార్టీని ఇంటికి పంపామని.. రాబోయే ఎన్నికల్లో నిక్కర్ పార్టీని ఓడించడానికి ప్రజల సహకారం అవసరం అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కూలుతుందని, ఆరు నెలల్లో కేసీఆర్ సీఎం అవుతారంటూ కొందరు కలలు కంటున్నారన్నారు. అలాంటి ఆలోచన చేసిన వారికి తెలంగాణ ప్రజలు ఘోరీ కడతారని హెచ్చరించారు. తమ ప్రభుత్వం ఐదేండ్లు సుస్థిరంగా పాలన అందిస్తుందన్నారు. ప్రతిపక్షం బాధ్యతతో సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గతంలో తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు పేదలకు పంచిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరిట తిరిగి భూస్వాములను కట్టబెట్టే ప్రయత్నం చేసిందని విమర్శించారు. ఇందిరమ్మ పాలనలో పేదల భూమి పదిలంగా ఉండేలా ధరణిని మూలకు పెట్టామని చెప్పారు. గద్దర్ ఒక కులం, ప్రాంతానికి చెందిన వారు కారని, అయన విశ్వమానవుడని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో, మండలంలో గద్దర్ స్ఫూర్తితో కళాకారులు, సాహితీవేత్తలు సమ సమాజం కోసం అకింతం కావటమే ఆయనకు నివాళి అన్నారు.

## సర్పంచుల పదవీకాలాన్ని పొడిగించాలి

(మొదటి పేజీ తరువాయి)..



ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ అంశాలపై చర్చించి 3న వివరాలు ప్రకటిస్తామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ఎంపీ అభ్యర్థుల నుంచి ఎలాంటి దరఖాస్తులు తీసుకోవడంలేదన్నారు.

**బీజేపీలో చేరిక..**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సమక్షంలో వివిధ రంగాలకు చెందిన ముగ్గురు ప్రముఖులు బీజేపీలో చేరారు. హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ ట్రస్ట్ బ్యాంకు ఎండీ సుధాకర్, ఖమ్మం జిల్లాకు చెందిన వ్యాపార వేత్త వినోద్‌రావు, కామారెడ్డి జిల్లాకు చెందిన సైంటిస్ట్ పైడి ఎల్లారెడ్డిలకు కిషన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ పదేళ్ల మోదీ పాలన చూసి తెలంగాణలోని మేధావులు, వివిధ రంగాలకు చెందిన వారు బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు.

## కేజ్రీవాల్‌కు మరోమారు ఇడి సమన్లు

**2న హాజరు కావాలని ఆదేశాలు**

**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి సమన్లు జారీచేసింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఇవాళ ఈడీ ఐదోసారీ సమన్లు ఇచ్చింది. ఇప్పటివరకూ ఆయన ఈడీ ఎదుట విచారణకు హాజరుకాని విషయం తెలిసిందే. లిక్కర్ కేసులో మొదటిసారి ఆయన నవంబర్ 2వ తేదీన సమన్లు ఇచ్చింది ఈడీ. ఆపై డిసెంబర్ 21న రెండోసారి, జనవరి 3వ తేదీన మూడోసారి, జనవరి 13వ తేదీన నాలుగోసారి సమన్లు జారీ చేసింది. అయితే పార్టీ వ్యవహారాల పేరిట ఆయన విచారణకు డుమ్మా కొడుతూ వస్తున్నారు. తాజాగా ఐదోసారి నేడు జారీ చేసిన సమన్లలో ఫిబ్రవరి 2వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరుకావాలని ఈడీ కోరింది. ఈసారి గనుక ఆయన హాజరు కాకుంటే.. అరెస్ట్ వారెంట్ కోసం ఈడీ కోర్టును ఆశ్రయించవచ్చు.
మరోవైపు తొలి నుంచి ఆయన ఈడీ నోటీసులను బీజేపీ ప్రతీకార రాజకీయ చర్యగా.. సార్వత్రిక ఎన్నికల ముందు జరుపుతున్న కుట్రగా అభివర్ణిస్తూ వస్తున్నారు. అయితే ఇందులో ప్రతీకార రాజకీయాలాంటిదేం లేదని.. మాత్రం దర్యాప్తు సంస్థలు స్వేచ్ఛగా తమ పని తాము చేసుకుంటున్నాయని బీజేపీ చెబుతోంది.

## ఇండిగో విమానం ఆలస్యం

**ఆందోళనకు దిగిన ప్రయాణికులు**

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని దిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కొందరు ప్రయాణికులు బుధవారం నిరసనకు దిగి ఎయిర్‌లైన్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేవగఢ్‌కు వెళ్లాల్సిన ఇండిగో విమానం ఆలస్యం కావడమే ఇందుకు కారణం. అసలేం జరిగిందంటే.. దిల్లీ నుంచి ఝార్ఖండ్‌లోని దేవగఢ్‌కు బుధవారం ఇండిగో విమానం వెళ్లాల్సిఉంది. కొన్ని కారణాల వల్ల మధ్యాహ్నం దాన్ని రద్దు చేయడంతో ఆగ్రహం వ్యక్తంచేసిన ప్రయాణికులు నిరసనకు దిగడంతో ఎయిర్‌పోర్టులో గందరగోళ వాతావరణం నెలకొంది. వీటి వీడియో వైరల్‌గా మారింది. దీనిపై ఎయిర్‌పోర్ట్ అధికారులు స్పందిస్తూ.. 'ఎయిర్‌పోర్ట్‌లో టేకాఫ్, ల్యాండింగ్ జరుగుతున్నప్పుడు అం÷ ఎఎలో లేని విమానాలకు సమస్య తలెత్తవచ్చు. ప్రయాణికులు ఎయిర్‌లైన్స్‌లను సంప్రదించి సమాచారం తెలుసుకోవాలని కోరుతున్నాం. ప్రయాణికుల అసౌకర్యానికి చింతిస్తున్నాం' అని పేర్కొన్నారు.

**న్యాయ యాత్రలో రాహుల్ కారు అద్దం ధ్వంసం..**

**భద్రతా వైఫల్యమన్న కాంగ్రెస్**

ఇటీవల దిల్లీ నుంచి గోవాకు వెళ్లాల్సిన ఇండిగో విమానానికి పొగమంచు వల్ల అంతరాయం కలిగిన విషయం తెలిసిందే. విమానం టేకాఫ్ ఆలస్యం కావడంతో ఓ ప్రయాణికుడు ఆగ్రహం వ్యక్తంచేస్తూ పైలట్‌పై దాడి చేశాడు. కాగా.. దిల్లీలో పొగమంచు ఎక్కువగా ఉండడంతో విజిబిలిటీ పడిపోయింది. దీంతో బుధవారం షెడ్యూల్ చేసిన 211 విమానాలు ఆలస్యం అయ్యాయి. వీటిలో 11 విమానాలను రద్దు చేశారు. ఎయిర్‌పోర్టులో అంతరాయ సూచిక 3.0కి పెరిగింది. వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల దిల్లీకి వచ్చే 94 విమానాలు ఆలస్యం కాగా, వీటిలో 15 రద్దయ్యాయి.

## హైకోర్టును ఆశ్రయించిన సర్పంచ్‌లు

**ప్రత్యేకాధికారులపై స్టేకు నిరాకరణ**

**హైదరాబాద్:** తెలంగాణలో జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో హైకోర్టును ఆశ్రయించారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించకుండా సకాలంలో ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని సర్పంచులు పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల నిర్వహణ సాధ్యం కాకపోతే తమ పదవీ కాలం పొడిగించేలా సూచించాలని, ప్రత్యేక అధికారులను నియమించకుండా ఆదేశాలివ్వాలని కోరారు. దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం.. తదుపరి విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది.

## ప్రమాణం చేసిన ఇద్దరు ఎమ్మెల్సీలు

**హైదరాబాద్:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్ లు ప్రమాణ స్వీకారం చేశారు. శాసన మండలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వీరిచేత ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శాసన సభా వ్యవహారాలా మంత్రి శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నేతలు హాజరయ్యారు. అయితే గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ఎన్నికల ప్రొ.కోదండరామ్, అమీర్ అలీ ఖాన్ ప్రమాణ స్వీకారం ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉండగా.. మంగళవారం హైకోర్టు బ్రేక్ వేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు రెండు ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించి యథాతథ స్థితి కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది. గతేడాది నామినేషన్లను గవర్నర్ తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ కుమార్, సత్యనారాయణ దాఖలు చేరసిన పిటిషన్ పై జస్టిస్ అలోక్ ఆరాధే జస్టిస్ ఎస్. నందలతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## కేరళలో బిజెపికి బిగ్ బూస్ట్

**బిజెపిలో విలీనం అయిన కేరళ జనపక్షం**

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలకు ముందు కేరళలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. కేరళ జనపక్షం (సెక్యులర్) చీఫ్, మాజీ ఎమ్మెల్యే పీసీ జార్జ్ తన పార్టీని భాజపాలో విలీనం చేశారు. తన కుమారుడు షాన్ జార్జ్, ఇతర నేతలతో కలిసి బుధవారం మధ్యాహ్నం కమలదళంలో చేరారు. కేరళ భాజపా రాజకీయ వ్యవహారాల ఇన్‌ఛార్జి ప్రకాశ్ జావడేకర్, ఇతర సీనియర్ నేతల సమక్షంలో ఆయన కాషాయ కండువా కప్పుకొన్నారు. పీసీ జార్జ్ సారథ్యంలోని కేరళ జనపక్షం (సెక్యులర్) పార్టీ భాజపాలో విలీనమైందని భాజపా జాతీయ కార్యదర్శి అనిల్ ఆంటోనీ వెల్లడించారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతపై విశ్వాసంతోనే ఆయన తమ పార్టీతో కలిశారన్నారు. జనపక్షం విలీనం కేరళలో చారిత్రాత్మక పథానికి నాంది కానుందని.. ఇక్కడ భాజపా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పీసీ జార్జ్ గతంలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు.

## వాహనదారులు సరియైన పత్రాలను కలిగి రోడ్డు భద్రతలను పాటించాలి

**కాజీపేట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుజాత**

టైమ్స్ఆఫ్ వార్త – వరంగల్ జిల్లా ప్రతినిధి:



హనుమకొండ జిల్లా కాజిపేట్ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏసిపి యం.భోజరాజు, కాజిపేట్ ఇన్‌స్పెక్టర్ సుజాత కాజిపేట్, సుబేదారి ఏరియాలో కాజిపేట్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలో భాగంగా బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ బుల్లెట్ బండికి సౌండ్ సైలెన్సర్ పెట్టి స్కూల్స్, కాలేజిలు, ఆఫీసుల వద్ద సౌండ్స్, స్టంట్స్ లు చేస్తున్న, ఇతర వాహనాలను అలాగే ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధముగా శబ్దం చేస్తూ నడుపుతున్న ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి, వాటి సైలెన్సర్స్ ను తీసివేయడం జరిగిందన్నారు. అనంతరం నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ లను వేయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కే.సుజాత, కాజిపేట్ ట్రాఫిక్ సి.ఐ మాట్లాడుతూ అలాగే బుల్లెట్ బండికి సౌండ్ వచ్చే సైలెన్సర్ లను వాడకూడదని, షోరూం నుండి వచ్చిన సైలెన్సర్నే వాడాలని, అన్ని రకాల వాహనదారులు తప్పకుండా లైసెన్స్ ర్లను కలిగి ఉండి, తమ వాహనాలకు సంభందించిన డాక్యుమెంట్స్ కలిగి ఉండాలన్నారు. వాహనాలపై పరిమితికి మించి ప్రయాణిచారాదని, తమ వాహనాల నెంబర్ ప్లేట్ లను ముందు, వెనుక వైపున తప్పకుండా కలిగి ఉండాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్‌గా బొడ్డు శ్రవణ్ కూమార్

టైమ్స్ఆఫ్ వార్త – యాదాద్రి



చౌటుప్పల్ మండలం డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ భవాన్‌లో బుధవారం ఎంఆర్‌పీఎస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంనికి ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చౌటుప్పల్ ఎంఆర్‌పీఎస్ మండల కన్వీనర్ గా కోయలగూడెం గ్రామనికి చెందిన బొడ్డు శ్రవణ్ కూమార్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచందర్, ఉదరి వెంకటేష్ మహజన్, ఎర్ర శంకర్, బోదుల లింగస్వామిలు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066